ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

Ph:8368102842
నాశా క్లినిక్
డా.భానుప్రకాష్ MBBS
సంప్రదించు వేళలు: ఉ.7.30 నుండి 8.30 వరకు
సా.4 గం.నుండి రాత్రి.8.30 వరకు
డా.నిహారిక BHMS
సంప్రదించు వేళలు:
ఉ.9 గం. నుండి సా.5 గం. వరకు
Ph:9704461510
మా మెడికల్స్
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు

సంపుటి-1 | సంచిక -110 | సోమవారం 19 జనవరి 2026 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati





## కారణజన్ముడైన ఎన్టీఆర్ ది

# తరగని కీర్తి

- రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి నివాళులు..
- ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్న సిఎం చంద్రబాబు..
- ఎన్టీఆర్ ఘాట్‌వద్ద నారాలోకేష్ నివాళులు..
- దేవుడిలా ఆరాధించే నాయకుడు ఎన్టీఆర్ ఒక్కరే...

**అమరావతి (తెలుగోడు), జనవరి 18 :**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, నందమూరి తారకరామారావు కారణజన్ముడని, ఆయనది తరగని కీర్తని సిఎం చంద్రబాబునాయుడు కొనియాడారు. ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర టీడీపీ కార్యాలయంలో ఆయనకు పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ సేవలను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేశారు. కారణజన్ముడు, యుగ పురుషుడు, పేదల పెన్నిధి, 'అన్న' నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నాను అంటూ పేర్కొన్నారు. సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన 'అన్న' ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడు అని చంద్రబాబు ఎన్టీఆర్ ని కొనియాడారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీ ప్రాతఃస్మరణీయుడు అన్నారు. ఎన్టీఆర్ హయాంలోనే కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం సాధ్యమయ్యాయి అని, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితర (మిగతా 2లో)

# తొలి అరెస్టు లోకేష్ దే

- వైసీపీ ప్రభుత్వం రాగానే రెడ్ బుక్ రూపకర్తదే తొలి అరెస్టు..
- లోకేష్ మెడకే చుట్టుకోనున్న రెడ్‌బుక్ పాలన..
- లక్ష్మీ పార్వతీ జోస్యం...



**అమరావతి (తెలుగోడు), జనవరి 18 :**

టీడీపీ అధినేత చంద్రబాబు విషయంలో ఏమాత్రం అవకాశం వచ్చినా లక్ష్మిపార్వతీ విమర్శలు గుప్పిస్తుంటారు. అలాగే తన బాస్ వైఎస్ జగన్‌ను పొగడ్తల్లో ముంచెత్తేందుకు లక్ష్మీపార్వతి ఏమాత్రం వెనుకాడరు. అలాంటి లక్ష్మీపార్వతి ఆదివారం అనూహ్యంగా రాష్ట్రంలో రాజకీయాల గురించి మాట్లాడుతూ.. ఈసారి జగన్ అధికారంలోకి రాగానే తొలి అరెస్టు ఎవరిని చేస్తారన్న చర్చను తెరపైకి తెచ్చారు. ఇప్పటికే జగన్ తో పాటు తనకూ (మిగతా 2లో)

# సంతోషంలేని సంక్రాంతి

- సంక్రాంతి ముందు ప్రభుత్వ చర్యలతో ప్రజల్లో నిరాశ...
- కూటమి ప్రభుత్వం వచ్చాక రూ 5600కోట్ల బకాయిలు
- అటకెక్కిన ఆరోగ్యశ్రీ...
- మాజీ మంత్రి బొత్సా...



**విశాఖపట్నం (తెలుగోడు), జనవరి 18 :**

ఈ ఏడాది ఏ వర్గానికి సంక్రాంతి పండగ సంతోషం లేదని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పండగ ముందే మద్యం ధర పెంచారు.. భూముల విలువ కూడా పెంచేశారు.. భూములు కొనాలంటే షాక్ కొట్టేలా ఉన్నాయి. ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. ఇప్పటికీ యూరియా అధిక ధరకే దొరుకుతుంది" అంటూ మండిపడ్డారు."విద్యార్థుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఈ ప్రభుత్వం వచ్చాక రూ.5వేల 600 కోట్ల బకాయిలు ఉన్నాయి. రెండు నెలల నుంచి ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు జీతాలు కూడా ఇవ్వలేదు. ఆరోగ్యశ్రీ పూర్తిగా అటకెక్కిపోయిందని బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీన్ కో ప్రాజెక్ట్ వైఎస్సార్సీపీ హయాంలోనే వచ్చింది. గ్రీన్ కో కంపెనీకి అభినందనలు. మేము పారిశ్రామిక వేత్తలను ప్రోత్సాహించాం. రియల్ ఎస్టేట్ కంపెనీలకు మేము భూములు (మిగతా 2లో)

# వైసీపీవన్నీ ఫేక్ ప్రచారాలు

- 18 నెలల్లో కూటమిపై ఎన్నో కుట్రలు, కుతంత్రాలు..
- క్రెడిట్ చోరీ అంటూ అసత్య ప్రచారాలు..
- పల్నాడులో టీడీపీ నేతల్ని రెచ్చగొట్టే చర్యలు..
- వ్యక్తిత్వ హననానికి పాల్పడితే కఠిన చర్యలు ..
- రాయలసీమలో ఫ్యాక్షన్‌ని అంతమొందించిది మేమే..
- సిఎం చంద్రబాబునాయుడు..

**అమరావతి (తెలుగోడు), జనవరి 18 :**

వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని.. 18 నెలల్లో ఎన్నో కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. వైసీపీ పుట్టుకే ఫేక్ అని ఎద్దేవా చేశారు. అవినీతి సొమ్ముతో పేపర్ పెట్టుకున్నారని.. అలాంటి పార్టీతో పోరాడటం దౌర్భాగ్యమని విమర్శించారు. ఇప్పుడేమో క్రెడిట్ చోరీ అంటూ అసత్య వార్తలు రాస్తున్నారని.. కాకినాడలో ఏఎమ్ గ్రీన్ 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోందని.. అందులోనూ క్రెడిట్ చోరీ అంటూ రాస్తున్నారని ఫైర్ అయ్యారు చంద్రబాబు. తాను చాలా రాజకీయాలు చూశానని కానీ.. జగన్ అండ్ కో పనిగట్టుకుని తమ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. వివేకా రెడ్డిని హత్య చేసిన నేరస్థులను కాపాడుతున్న పార్టీని ఏమనాలి? అని ప్రశ్నించారు. ఆ పార్టీ నేతలు తప్పులు చేసి కూడా తమను విమర్శిస్తున్నారని ఆగ్రహించారు.అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం సీఎం చంద్రబాబు పార్టీ శ్రేణులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ.. పల్నాడులో మొన్న ఒక గొడవ జరిగితే కావాలని టీడీపీ నేతలను రెచ్చగొడుతున్నారని దుయ్యబట్టారు. గిల్లిగజ్జాలు పెట్టుకుంటే మర్యాదగా ఉండదని.. తన దగ్గర ఇవన్నీ సాగవని హెచ్చరించారాయన.సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడితే



కఠినంగా శిక్షిస్తామని సీఎం వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు మంచి చేస్తే ఎవరి జోలికి రానని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో ఘోరాలు చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని అంతం చేసిన పార్టీ టీడీపీ అని చెప్పుకొచ్చారు. పల్నాడులోనూ పూర్తి ప్రక్షాళన చేసి వయలెన్స్ లేకుండా శాంతియుత ప్రాంతంగా మార్చుతామన్నారు. పల్నాడు ప్రాంతానికి తాను వెళ్లాలంటే గతంలో తన ఇంటి గేటుకు తాళ్లుకట్టి గేట్లు మూశారని.. ఆ తాళ్లే వారికి ఉరితాళ్లు అవుతాయని చెప్పానని ప్రస్తావించారు. వైసీపీ హయాంలో శాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజాయి రాజ్యమేలాయని చంద్రబాబు విమర్శించారు.'టీడీపీ కార్యకర్తలను చూసుకునే బాధ్యత.. అధినేతగా నాపై ఉంది. నేను (మిగతా 2లో)

# ఇది ఆనందాల సంక్రాంతి

- త్వరలో 5లక్షల గృహప్రవేశాలు...700ల అన్నా క్యాంటీన్లు...
- సంక్రాంతి కానుకగా ఉద్యోగుల బకాయిల చెల్లింపులు..
- దేశంలో వచ్చిన పెట్టుబడుల్లో 25శాతం రాష్ట్రానికే.. సిఎం



**అమరావతి (తెలుగోడు), జనవరి 18 :**

రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో మరో 700 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామన్నారు. ఈ ఉగాదికి మరో 5 లక్షల గృహ ప్రవేశాలు కల్పిస్తామని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సమర్థవంతంగా సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చినమాట ప్రకారం.. ఈ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మన పూర్వీకుల భూమికి గత పాలకుల ఫొటోలు పెట్టుకున్నారని (మిగతా 2లో)

# మరో జాబ్ నోటిఫికేషన్



- జాబ్‌క్యాలెండర్ శుభవార్త కోసం నిరుద్యోగ యువత ఎదురుచూపు..
- ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మరోసారి సిద్ధం..
- 2500ల టీచర్ పోస్టుల భర్తీకి కసరత్తు..
- ఫిబ్రవరి రెండవ వారంలో నోటిఫికేషన్ విడుదల...

**అమరావతి (తెలుగోడు), జనవరి 18 :**

రాష్ట్రంలో నిరుద్యోగులు ఉద్యోగాల భర్తీ ఎప్పుడెప్పుడా అని ఆశగా ఎదురు చూస్తున్నారు. నిరుద్యోగులకు జనవరి మాసంలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి శుభవార్త చెబుతానని పేర్కొన్న మంత్రి లోకేష్ ఎప్పుడు ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారా అని నిరీక్షిస్తున్నారు. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మరోమారు సిద్ధమవుతుంది. ప్రతి సంవత్సరం డీఎస్సీని ప్రకటించి టీచర్ ఉద్యోగాల భర్తీ చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం, ఆ హామీకి అనుగుణంగా ఈ సంవత్సరం కూడా డీఎస్సీ నిర్వహణకు కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో ఫిబ్రవరి నెలలో దాదాపు 2500 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుందని సమాచారం.రాష్ట్రవ్యాప్తంగా అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పదవీ విరమణ చేయడంతో ఉన్న ఖాళీలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ టీచర్ పోస్టుల భర్తీ (మిగతా 2లో)

# విశాఖకు కేంద్రం శుభవార్త



- ఉత్తరాంధ్ర ప్రజలకు ప్రయోజనం చేకూరేలా అడుగులు..
- బ్యూరోఆఫ్ ఇమ్మిగ్రేషన్ ఆఫీస్ ఏర్పాటుకు సన్నాహాలు..
- విదేశీప్రయాణాలు చేసేవారికి సులువుగా ఇమ్మిగ్రేషన్ సహకారం..

**విశాఖపట్నం (తెలుగోడు), జనవరి 18 :**

ఏపీలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా పేరు తెచ్చుకుంటున్న విశాఖకు కేంద్రం మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే ఐటీ సంస్థలు, డేటా సెంటర్ల రాకతో జోష్ మీదున్న విశాఖతో పాటు ఉత్తరాంధ్ర జనానికి ప్రయోజనం కల్పించేలా ఓ కీలక సంస్థను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు సైలెంట్ గా భూసేకరణ కూడా పూర్తి చేసినట్లు తెలుస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలోనే అధికారికంగా దీనిపై ప్రకటన వెలువడనుంది.విశాఖలో కేంద్ర హోంశాఖ పరిధిలో పనిచేసే బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ (బీవోఐ) ఆఫీసు ఏర్పాటు చేసేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది. విశాఖతో పాటు ఉత్తరాంధ్ర ప్రాంతాల నుంచి విదేశీ ప్రయాణాలు చేసే వారికి ఇమ్మిగ్రేషన్ సహకారం అందించేందుకు వీలుగా ఈ కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేయబోతున్నారు. ఇప్పటికే విశాఖ నుంచి భోగాపురానికి ఎయిర్ పోర్టును తరలించేందుకు వీలుగా జరుగుతున్న ప్రయత్నాలకు కొనసాగింపుగా ఈ (మిగతా 2లో)

# పశ్చిమబెంగాల్‌లో దీదీనే



- మెజారిటీ రాష్ట్రాల్లో బిజెపి పాగాకు వ్యూహాలు..
- పశ్చిమ బెంగాల్ వైపు బిజెపి చూపు..
- మళ్లీ తృణమూల్ కాంగ్రెస్‌దే అధికారం అని జన్‌మత్ పోల్స్ స్పష్టం..
- 4వ సారి కూడా సిఎం సీటుపై మమత..

**కోల్‌కత్తా (తెలుగోడు), జనవరి 18 :**

పశ్చిమబెంగాల్‌లో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ తృణమూల్ కాంగ్రెస్ అధికారాన్ని కైవసం చేసుకుంటుందని జన్‌మత్‌పోల్స్ సంస్థ తెలిపింది. ఈ ఏడాది మొత్తం నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగబోతోన్నాయి. ఇందులో మూడు మన దక్షిణాదికి చెందినవే. ఒక్క రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతం తప్పితే మిగిలినచోట్ల నాన్ బీజేపీ పార్టీలు అధికారంలో ఉన్నాయి. దీంతో ఈ ఎన్నికలను బీజేపీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అదే స్థాయిలో ఆయా చోట్ల అధికారంలో ఉన్న పార్టీలు హోరాహోరీ సమరానికి సై అంటోన్నాయి. దక్షిణాదిన తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, పశ్చిమాన ఉన్న బెంగాల్, ఈశన్యా రాష్ట్రం అస్సాం.. అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనబోతోన్నాయి. అస్సాంలో బీజేపీ అధికారంలో ఉంటోంది. పుదుచ్చేరిలో ఆల్ ఇండియా ఎన్ ఆర్ కాంగ్రెస్ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు (మిగతా 2లో)

# ఎన్టీఆర్‌ది తరగని కీర్తి

(మొదటి పేజి (తరువాయి)

సాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు ఎన్టీఆర్ అని, ఆయన మనకు ఆదర్శం అన్నారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులు అర్పించిన లోకేష్ ఆయన వేసిన బాట అనుసరణీయం. మరొక్కమారు ఆయనకు స్మృత్యంజలి ఘటిస్తున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఏపీ మంత్రి నారా లోకేష్ నివాళులు అర్పించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. తెలుగు జాతి ఆత్మగౌరవ పతాకం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మహా నాయకుడు ఎన్టీఆర్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను అంటూ పేర్కొన్నారు. ప్రజలు దేవుడిలా పూజించటం ఎన్టీఆర్ కు దక్కిన అరుదైన వరం: మంత్రి లోకేష్ తారక రాముడు పోషించిన పౌరాణిక పాత్రల ఫోటోలను ఇళ్లలో పెట్టుకొని ప్రజలు దేవుడిగా పూజిస్తుండడం ఎన్టీఆర్ గారికి మాత్రమే దక్కిన అరుదైన వరం అని లోకేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు. మీరు భౌతికంగా దూరమై ఇన్నేళ్లయినా, తెలుగువారి హృదయాల్లో సజీవంగా ఉన్న తాతయ్యా.. మీ జన్మ ధన్యమయ్యా అంటూ లోకేష్ తాత ఘన కీర్తిని గుర్తు చేసుకున్నారు. సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లని నినదించిన మహోన్నత వ్యక్తి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పేర్కొని, ఆయన చూపించిన మార్గం అనుసరణీయం అన్నారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, అభిమానులు ఆయనను గుర్తు చేసుకుని నివాళులు అర్పిస్తున్నారు.




# వైసీపీవన్నీ ఫేక్ ప్రచారాలు

(మొదటి పేజి (తరువాయి)

ముఖ్యమంత్రిగా, పార్టీ అధ్యక్షుడిగా ఉన్నా. ఇచ్చిన మేనిఫెస్టోను కుటుంబ సభ్యులైన మీరు ఇంటింటికీ తీసుకెళ్లారు. ప్రభుత్వం మారకుండా ఉంటేనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంది. కేంద్రంలో మూడోసారి నరేంద్రమోదీ ప్రధాని అయి భారతదేశం సత్తా చాటారు. గుజరాత్‌లో ఐదుసార్లు బీజేపీ గెలిచింది. దీన్ని మనం కూడా ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలి. భోగాపురం విమానశ్రయానికి 2,500 ఎకరాల భూసేకరణ చేశాం. ఎప్పుడో అయిపోవాల్సిన ప్రాజెక్టును ఐదేళ్ల పాటు జగన్ హయాంలో మూలన పడేశారు. వాటిలో 500 ఎకరాలు తిరిగిచ్చారు. మొదటిసారి సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. దీన్ని కూడా తమ ఘనతగా జగన్ అండ్ కో చెప్పుకుంటున్నారు' అని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిని శ్మశానం అని, ఏడారి అనీ మాట్లాడారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారు. సీఎం ఎక్కడుంటే అదే రాజధాని అట.. ఈయన బెంగళూరులో ఉంటే బెంగళూరు రాజధానా? ఇడుపులపాయలో ఉంటే అదే రాజధాని అవుతుందా.? ఓ పార్టీని నిర్వహించే వ్యక్తి ఇలాగేనా మాట్లాడేది.? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని ఏది అంటే ఎక్కడా చెప్పుకోలేని పరిస్థితి తెచ్చారు. మూడు రాజధానులు అని చెప్పిన చోట ఎన్డీయే అభ్యర్థులు అఖండ మెజారిటీతో గెలిచారు. ఏపీ రాజధాని అమరావతే అని గర్వంగా, కాలర్ ఎగరేసి చెప్పుకుందాం. దేవతల రాజధాని అమరావతి.. ప్రజా రాజధాని అమరావతి. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. విశాఖపట్నాన్ని నంబర్ వన్ సిటీగా తీర్చిదిద్దుతాం. తిరుపతి మెగా సిటీగా అవతరిస్తుంది' అని ముఖ్యమంత్రి చెప్పారు.

# జగన్‌కు సాయిరెడ్డి పంచ్



**అమరావతి (తెలుగోడు ), జనవరి 18 :**

జగన్ కు అత్యంత సన్నిహితుడిగా పేరున్న విజయసాయిరెడ్డి.. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన కొన్నాళ్లకే రాజకీయాలకు, ఎంపీ పదవికీ, పార్టీకి గుడ్ బై చెప్పేసి వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించారు. అయితే జగన్ చుట్టూ ఉన్న కోటరీ మీద మాత్రం సాయిరెడ్డి పంచ్ లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఇదే క్రమంలో తాజాగా విజయసాయిరెడ్డి ఎక్కడా జగన్ పేరెత్తకుండానే ఎక్స్ లో ఓ పోస్టు పెట్టారు. జగన్ పేరు ప్రస్తావించకపోయినా ఆయన గతంలో విమర్శలు గుప్పించిన కోటరీని టార్గెట్ చేస్తూ సాయిరెడ్డి ఈ పోస్టు చేశారని ఇట్టే అర్థమవుతోంది. అదే సమయంలో జగన్ ను ఆయన తాజాగా అమెరికా బందీగా చేసుకున్న వెనెజులా అధ్యక్షుడు నికోలస్ మదురో ప్రస్తావన కూడా తెచ్చారు. జగన్ కళ్లు తెరవకపోతే మదురో గతే పడుతుందనే అర్థం వచ్చేలా సాయిరెడ్డి ఈ ట్వీట్ చేశారు. ఇందులో సాయిరెడ్డి.. అమ్ముడు పోయిన "కోటరీల" మధ్య "బందీలుగా" ఉన్న ఓ ప్రజా నాయకులారా ఆలోచించుకోండి. భవిష్యత్తులో ఇక్కడ మీకూ ఏం జరగబోతోందో ఇప్పటికైనా గుర్తించండి! వెనిజువెలాలో ఎంతో భారీగా ప్రజాదరణతో ఎన్నికైన తర్వాత, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, ఇంటెలిజెన్స్ అధిపతులు, ఇంతమంది చుట్టూ ఉన్నా, మిసైళ్ళు, యుద్ధ విమానాలు, భారీ సైన్యం ఎంతగా ఉన్నా, ఆ దేశ అధ్యక్షుడిని, అతడి భార్యని ప్రెసిడెన్షియల్ పేలెస్ నుంచి అమెరికా ఎలాంటి ప్రతిఘటనా లేకుండా ఎత్తుకుపోగలిగిందంటే కారణం ఏమిటి? "వారంతా అమ్ముడు పోవటమే కదా" !" అని తెలిపారు.

# బాల్య వివాహాలు చేయొద్దు

## ప్రోత్సహిస్తే చట్టరిత్యా చర్యలు తప్పవు.. అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

**హిందూపురం (తెలుగోడు ), జనవరి 18 :**

అభం,శుభం తెలియని వయసులో వివాహాలు చేయడం వల్ల ఎన్నో అనర్థాలు చోటుచేసుకుంటాయని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. బాల్యవివాహాలను ప్రోత్సహించినా, చేసినా చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆదివారం స్థానిక సిఅండ్ ఐజి మిషన్ చర్చిలో బాల్యవివాహాల నిర్మూలనపై చర్చి కార్యదర్శి ఐజక్ పాల్ నేతృత్వంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, తల్లిదండ్రుల తొందరపాటు చర్యలతో బాల్యవివాహాలు చేయడం వల్ల చిన్న వయసులోనే అమ్మాయిలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందన్నారు. అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలను వివాహ వయసుగా నిర్ధారించడం జరిగిందన్నారు. ప్రధానంగా అమ్మాయిలు బాగా చదువుకున్న తర్వాత లేదా ఆర్థికంగా ఎదిగిన సమయంలో వివాహాలను చేస్తే ఆయా కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్నారు. వివాహాల సందర్భంగా జారీచేసి ధ్రువీకరణ పత్రాల విషయంపై అమ్మాయి, అబ్బాయిల వయస్సు పరిగణలోకి తీసుకోవాలని చర్చి పెద్దలకు న్యాయమూర్తి సూచించారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో సైతం బాల్య వివాహాలు పెరిగిపోవడంతో ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు చర్చులు, మసీదులు, దేవాలయాల్లో అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతోందన్నారు. చిన్న వయసులోనే వివాహాలను చేయడం వల్ల అమ్మాయిలకు అనారోగ్య సమస్యలు కూడా ఎదురవుతాయని పేర్కొన్నారు. దీనికి తోడు చిన్న వయసులోని అనేక ఇబ్బందులకు గురికావాల్సి ఉంటుందన్నారు. సరైన



సమయంలో మాత్రమే తల్లిదండ్రులు తమ పిల్లలకు వివాహాలను చేయాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలన్నారు. ఎక్కడైనా ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులు, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, మండల న్యాయ సేవాధికారి సంస్థకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సమాజం పట్ల బాధ్యత ఉన్న ప్రతి ఒక్కరూ బాల్యవివాహాలను అరికట్టేందుకు తమ వంతు సహకారం అందించాలని న్యాయమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సురేష్, చర్చి ప్రతినిధులు విజయభాస్కర్, త్యాగరాజ్, శాంతపాల్, భాస్కర్, న్యాయవాదులు సుదర్శన్, రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విశాఖకు కేంద్రం గుడ్‌న్యూస్



(మొదటి పేజి (తరువాయి)

నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకూ విశాఖతో పాటు ఉత్తరాంధ్ర ప్రజలు విదేశాలకు వెళ్లేందుకు ఇమ్మిగ్రేషన్ సేవల కోసం హైదరాబాద్ లేదా చెన్నై వెళ్లాల్సి వస్తోంది. విశాఖలో ఇప్పుడు బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ కార్యాలయం ఏర్పాటైతే ఆ ఇబ్బందులు తప్పుతాయి. సమయం కూడా ఆదా అవుతుంది. భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభమయ్యాక సాధారణ ప్రయాణికులతో పాటు విదేశీ విమానాల రాక, కార్గో సేవలు విస్తరించే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ కొత్త కార్యాలయం ఏర్పాటుకు అడుగులు పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సిబ్బంది కొరత, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల తగిన స్థాయిలో ఇమ్మిగ్రేషన్ తనిఖీలు చేయట్లేదు. అందువల్ల, ఇమ్మిగ్రేషన్ తనిఖీలను నిర్వహించడానికి వైజాగ్‌లో ఇమ్మిగ్రేషన్ బ్యూరో కోసం ఒక ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని హోం మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. వైజాగ్ శివార్లలోని మరికవలస ఓజోన్ లేఅవుట్ సమీపంలో వీఎంఆర్డీయేకి సంబంధించిన ప్రాంతంలో ఈ ఆఫీసు ఏర్పాటు చేయబోతున్నారు.

## పల్లె సింధూరమ్మ క్రికెట్ టోర్నీ

# ఛాంపియన్స్‌గా కొండకమర్ల

## రన్నర్స్‌గా నల్లమాడ జట్టు.. ముగిసిన టోర్నీ



**నల్లమాడ (తెలుగోడు ), జనవరి 18 :**

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లెసింధూరరెడ్డి పేరుమీద శ్రీ సత్యసాయి జిల్లా నల్లమాడలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ విజయవంతంగా ఆదివారం ముగిసింది. ఈ టోర్నీ ఛాంపియన్స్‌గా కొండకమర్ల జట్టు నిలిచింది. నల్లమాడ లోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో గత 6రోజులుగా మంజూరెడ్డి ఆధ్వర్యంలో ఈ టోర్నీ నిర్వహించారు. ఫైనల్‌లో విజయం సాధించిన జట్లకు మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి చేతులమీదుగా ప్రైజ్‌మనీతో పాటు కప్‌లను బహూకరించారు. ఈ క్రికెట్ లోర్నీలో ఛాంపియన్స్‌గా నిలిచిన కొండకమర్ల జట్టుకు 20, 116 నగదు ఛాంపియన్ ట్రోఫీని మెడల్స్ ను బహుకరించారు రన్నర్స్ గా నిలిచిన నల్లమాడ జూనియర్ క్రికెట్ టీం కెప్టెన్ చరణ్ కు రూ. 10,116 లు నగదు ట్రోఫీ,మూడవ స్థానంలో నిలిచిన కొత్త చెరువు క్రికెట్ జట్టు కు కప్ తోపాటు క్రీడాకారులకు మెడల్స్ ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా బహుకరించారు. ఈ పోటీలను అత్యంత ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు మంజూ రెడ్డి, ప్రోత్సహించిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బాస్‌ఖాన్, నాయకులు బుట్టి నాగభూషణం కు ప్రత్యేకంగా అభినందించారు. వారికి శాలువాలతో సత్కరించారు. క్రికెట్ పోటీల్లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ కొండకమర్ల క్రీడాకారులు రాజు బెస్ట్ బౌలర్ నల్లమాడ జట్టు క్రీడాకారుడు శ్రీకాంత్ కు మెడల్స్ బహుకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్ల మాడ సిఐ శ్రీనివాస్‌గౌడ్ ఎస్ ఐ సతీష్ కుమార్ టీడీపీ నాయకులు, సొసైటీ అధ్యక్షులు గడ్డం రమణారెడ్డి, కేశవరెడ్డి, డాక్టర్ బుట్టి నాగభూషణం , పాపారాయుడు, శ్రీరాములు, రమణ, బాబావలి, మణి ,అరవింద్ ,మధు, సోము , టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## అన్న ఎన్టీఆర్ వర్ధంతి నివాళి....

తెలుగుప్రజల ఆత్మగౌరవం పేరుతో తెలుగుదేశం పార్టీని ప్రారంభించి అతితక్కువ కాలంలోనే దేశవ్యాప్తంగా తెలుగోడి దమ్మును రుచిచూపించిన ఆంధ్రుల అన్న నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా నల్లమాడలోని ఎంపీడీవో కార్యాలయం వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ శ్రేణులు నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి ఎన్టీఆర్ అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. టీడీపీ శ్రేణులు మాట్లాడుతూ తెలుగువారందరూ ఒక దేవుడిలా ఎన్టీఆర్‌ను పూజిస్తారన్నారు. ఆయన ఆశయాలను నెరవేరుస్తూ నిరంతరం రాష్ట్ర సిఎం చంద్రబాబు నాయుడు శ్రమిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గడ్డం రమణారెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి అబ్బాస్‌ఖాన్, బీసీ నాయకులు , రిటైర్డ్ ఉపాధ్యాయులు లక్ష్మన్న, మైనార్టీనాయకులు బాబావలి, మంజునాథరెడ్డి, బుట్టినాగభూషణం, ఎన్ నరసింహులు, నాగేనాయక్, పాపారాయుడు, ఎన్ గంగరాజు, నితీష్ కుమార్, గంగాధర్, నరసింహులు, నాగరాజు, భువనేశ్వర్, ఈశ్వరయ్య, డైరెక్టర్ మణి కుమారి, రాము, నాగేంద్ర, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



# తొలి అరెస్టు లోకేష్‌దే

(మొదటి పేజి (తరువాయి)

బద్ధశత్రువుగా ఉన్న సీఎం చంద్రబాబును కాకుండా ఆయన కుమారుడు, రెడ్ బుక్ రూపకర్త అయిన మంత్రి నారా లోకేష్ ను తొలి అరెస్టు చేస్తారంటూ లక్ష్మీపార్వతి జోస్యం చెప్పారు. లోకేష్ రెడ్ బుక్ పాలన ఆయన మెడకే చుట్టుకుంటుందని లక్ష్మీపార్వతి ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలనపై తాను ప్రధాని మోడీకి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. అందులో ఇలాంటి వారిని (లోకేష్) ప్రోత్సహించవద్దని, హంతకులను వెనకేసుకు రావొద్దని కోరతానన్నారు. అవినీతిలో కూరుకుపోయిన వారు మీరు స్నేహితులా అంటూ ప్రదాని మోడీని ప్రశ్నిస్తానన్నారు. ఎన్టీఆర్ బతికి ఉన్నప్పుడు చంపేసిన వారు ఇప్పుడు ఆయన విగ్రహం పెడతామంటూ డైవర్షన్ రాజకీయం మొదలుపెట్టారని, చంద్రబాబుకు చేతనమైతే ఎన్టీఆర్ కు భారతరత్న ఇప్పించాలని లక్ష్మీపార్వతి డిమాండ్ చేశారు.

# సంతోషం లేని సంక్రాంతి

(మొదటి పేజి (తరువాయి)

ఇవ్వలేదు" అని బొత్స పేర్కొన్నారు...ఈ రెండేళ్లలో రైతులకు చంద్రబాబు ప్రభుత్వం ఏం చేసింది?. ప్రభుత్వం నుంచి ఎవరైనా సమాధానం చెప్పండి. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా?. గతంలో ఎప్పుడైనా గ్రామ బహిష్కరణ ఉందా..?. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా..?. ఊరిలోకి వస్తే మనుషుల్ని చంపేస్తారా..?. దహన సంస్కారాలకు వెళ్లాలంటే ఆధార్ కార్డులు చూపించి వెళ్ళాలా?. పవన్ కళ్యాణ్ పెద్ద పెద్ద మాటలు చెప్తారు కదా. ఇలాంటి ఘటనలపై ఎందుకు మాట్లాడటం లేదు. సాల్మన్ హత్య అత్యంత దారుణం. ప్రజాస్వామ్యానికి మన దేశం తల్లి లాంటిది అని ప్రధాని మోదీ అంటున్నారు.. ప్రజాస్వామ్యం అంటే ఇదేనా..?. ప్రధాని రాష్ట్రంలో జరుగుతున్న గ్రామ బహిష్కరణలపై కూడా స్పందించాలి. కూటమి పాలనలో ఏమి జరుగుతుందో ప్రధాని తెలుసుకోవాలి. సాల్మన్ హత్య అత్యంత దారుణం.. తీవ్రంగా ఖండిస్తున్నాం.. చంద్రబాబు.. ఇదేనా పరిపాలన..?

..ఏం చెప్పి ప్రజలతో ఓట్లు వేయించుకున్నావ్.. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, సామాన్యులకు ఎక్కడా మేలు చేయడం లేదు. వైఎస్సార్ సంక్షేమ ఆశయానికి తూట్లు పొడుస్తున్నారు. సంక్రాతి మూడు రోజులు.. ఏ టీవీ చూసినా.. కోడి పందాలే. రాష్ట్రంలో పరిస్థితులు దిగజారిపోతున్నాయి. ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం ఎక్కడా అందుబాటులో ఉండటం లేదు. పరిశ్రమలతో మా హయాంలో జరిగిన ఒప్పందాలు జరిగాయి. ఇప్పుడు అవే ఒప్పందాలు కార్యరూపం దాల్చుతున్నాయి" అని బొత్స చెప్పారు.

# ఇది ఆనందాల సంక్రాంతి

(మొదటి పేజి (తరువాయి)

ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఎక్కడికి వెళ్లినా.. 80 శాతం ఫిర్యాదులు భూములపైనే ఉన్నాయని చంద్రబాబు గుర్తు చేశారు. కొంత మంది క్రెడిట్ చోరీ అని మాట్లాడుతున్నారని.. రూ.700 కోట్లు ఖర్చుపెట్టి సర్వే రాళ్లపై వాళ్ల ఫొటోలు వేసుకున్నారంటూ వైసీపీ అధినేత జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిలు చెల్లించి.. నిజమైన సంక్రాంతి ఇచ్చామన్నారు. దేశంలో వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయని వివరించారు.ఎన్టీఆర్ వచ్చాకే కృష్ణా మిగులు జలాల్లో మనకు హక్కు ఉందని స్పష్టం చేశారని సీఎం గుర్తుచేశారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వాల్సిన బాధ్యత తనపై ఉందని ఎన్టీఆర్ చెప్పారన్నారు. ప్రధాని మోదీ నాయకత్వానికి పూర్తిగా సహకరిస్తూ.. కీలకపాత్ర పోషిస్తున్నామన్నారు. ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదన్న ఆయన.. దేశం, రాష్ట్రం బాగుండాలనే కోరుకున్నామని అన్నారు. గొంతు మీద కత్తి పెట్టి టీడీపీని వీడమంటే.. ప్రాణాలు వదిలే కార్యకర్తలు ఈ పార్టీలో ఉన్నారని చంద్రబాబు చెప్పారు.

# మరో జాబ్ నోటిఫికేషన్

(మొదటి పేజి (తరువాయి)

ప్రక్రియను చేపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా రద్దయిన జీవో 117 స్థానంలో తొమ్మిది రకాల పాఠశాలలను ప్రవేశపెట్టి, 9200 ప్రాథమిక పాఠశాలలను మోడల్ ప్రైమరీ స్కూల్స్ గా మార్చారు. ప్రతి తరగతికి ఒక టీచర్ నిబంధనతో అదనంగా ఒక వెయ్యి 146 మంది టీచర్ల అవసరమని గుర్తించారు. ఈ ఖాళీలతో కూడా కలిపి మొత్తం 2500 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఫిబ్రవరి రెండవ వారంలో ఈ నోటిఫికేషన్ విడుదల అవుతుందని భావిస్తున్నారు. టీచర్ పోస్టుల ఖాళీలను భర్తీ చేయడం మాత్రమే కాక విద్యా ప్రమాణాలను పెంచడం పైన కూడా ప్రభుత్వం దృష్టి సారిస్తుంది. ఇక ఇదే సమయంలో డీఎస్సీ పరీక్షల్లో కూడా కీలక మార్పులు చేయనుంది. డీఎస్సీ పరీక్షలో ఆంగ్లభాష మరియు కంప్యూటర్ అవగాహన పైన ప్రత్యేకమైన పేపర్ ఉంటుంది. గతంలో కేవలం సబ్జెక్టు ప్రాధాన్యంగా జరిగే పరీక్షను మాత్రమే టీచర్ అభ్యర్థులు రాయవలసి ఉండేది. కానీ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ కావడంతో ప్రత్యేక పేపర్ ను నిర్వహిస్తారు. టీచర్ పోస్టుల భర్తీకి ఆంగ్లభాష ప్రావీణ్యం తప్పనిసరి అని ఈ ప్రభుత్వ నిర్ణయంతో తెలుస్తోంది. ఏది ఏమైనా నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న వేళ డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుందన్న వార్త వారికి శుభవార్త అని చెప్పాలి.

# పశ్చిమ బెంగాల్‌లో దీదీనే

(మొదటి పేజి (తరువాయి)

చేసింది. అన్నింటికీ మించి బిజెపి చూపు అంతా పశ్చిమ బెంగాల్, తమిళనాడుపైనే ఉంది. ఈ పరిణామాల మధ్య ఇప్పుడిప్పుడే ఎన్నికల అంచనాలు, ఒపీనియన్ పోల్స్ వెలువడటం మొదలైంది. తాజాగా పశ్చిమ బెంగాల్ పై జన్ మత్ పోల్స్ సంస్థ తన అభిప్రాయాలను వెల్లడించింది. ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి, వాటికి పడే ఓటింగ్ శాతం ఎంత అనేది వివరించింది. పశ్చిమబెంగాల్ నార్త్, సౌత్ గా విభజించి.. రీజియన్ వారీగా ఆయా పార్టీలకు వచ్చే సీట్లు, పడే ఓట్ల శాతాన్ని అంచనా వేసింది. దీన్ని విడుదల చేసింది. జన్ మత్ అంచనాల ప్రకారం.. పశ్చిమ బెంగాల్ లో మరోసారి తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. అది కూడా భారీ మెజారిటీతో. ఆ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమత బెనర్జీ ఒంటిచేత్తో అధికారాన్ని నిలబెట్టుకుంటుంది. ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ ఇక్కడ హ్యాట్రిక్ కొట్టింది. వరుసగా మూడుసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు మమత. ఇక నాలుగోసారి కూడా టీఎంసీ అధికారంలోకి వస్తుందని తెలిపింది.

# రోడ్డు ప్రమాదం తీవ్ర గాయాలు

**నల్లమాడ (తెలుగోడు ), జనవరి 18 :**

శ్రీ సత్య సాయి జిల్లా నల్లమాడ మండలం పులగంపల్లి సమీపంలో బైపాస్ రోడ్డులో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కదిరి నుంచి హిందూపురం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు, బెంగళూరు నుంచి పులివెందుల దిశగా వెళ్తున్న సిమెంట్ లారీని ప్రమాదవశాత్తు ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 10 మంది ప్రయాణికులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు స్పందించి 108 అత్యవసర వాహనం ద్వారా క్షతగాత్రులను కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.



ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

# ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు

**టిడిపి నాయకులు..**

**గుత్తి (తెలుగోడు), జనవరి 18 :**
గుత్తిలో ఆదివారం దివంగత నేత టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గుత్తి మండల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీన, టిడిపి జిల్లా నాయకులు శ్రీకాంత్ చౌదరి , మాజీ వార్డు కౌన్సిలర్, సీనియర్ నాయకులు రామకృష్ణ, బాష, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎన్టీ రామారావు వాసవిసాధనకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బాధ్యతాయుతంగా పనిచేయాలని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు పిలుపునిచ్చారు



ఏడవ వార్డు నూతన కార్యవర్గాన్ని అనుకున్న వైసిపి నాయకులు

# ఏడవ వార్డు వైసీపీ నూతన కమిటీ ఎన్నిక

**గుత్తి (తెలుగోడు), జనవరి 18 :**
గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు వైసిపి కమిటీ, అనుబంధ కమిటీలను 7వ వార్డు నాయకులు సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వార్డు కమిటీ అధ్యక్షుడిగా పోగుల అరుణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా వడ్డే అశోక్‌ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి మున్సిపాలిటీ ఏడవ వార్డు కౌన్సిలర్ వరదరాజులు వార్డు ఇన్చార్జ్ కేయం రంగనాయకులు, స్టోర్ మస్తాన్, భాస్కర్ , బాబు, నరసింహులు, ఆటో ఈరన్న, లింగారెడ్డి, పూల సలీం, మహేష్ రెడ్డి, రవితేజ , హరి నారాయణ, హుస్సేన్ వలి, దేవవారం అఖిల్, జయరాం, టి.రంగ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పశు ఆరోగ్య శిబిరాలు

**పశు వైద్యాధికారిణి డాక్టర్ భారతి..**

**గుత్తి (తెలుగోడు), జనవరి 18 :**
గుత్తి , పెద్దవడుగూరు, పామిడి మండలాల్లోని ఆయా గ్రామాల్లో ఈనెల 19 నుంచి 30 వరకు పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశు వైద్యాధికారిణి డాక్టర్ భారతి తెలిపారు. ఇందులో భాగంగా గొర్రెలు, మేకలు, దూడలు, పాడి పశువులకు నట్టల నివారణ మందులు తా గించడం, పశువులకు టీకా మందులు వేయటం, అనారోగ్యంగా ఉన్న పశువులకు వైద్యం చేస్తామన్నారు. అలాగే పశువులకు, గొర్రెలు, మేకలకు పశు బీమా చేయిస్తామన్నారు. పశువులకు బీమా చేయించుకుంటే వారి పశువులు ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యం వతో మరణించినట్లయితే, వారికి పూర్తి నష్టపరిహారం చెల్లిస్తారన్నారు. పశు బీమా పథకం ప్రీమియంలో 85 శాతం రాయితీ ఉంటుందన్నారు. 15,000 విలువ చేయు పశువుకు ప్రీమియం 960/ కాగా, అందులో రైతు కేవలం 149 రూపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు. 30,000 రూపాయలు విలువ చేసే పశువులకు ప్రీమియం 1920 రూపాయలు కాగా, రైతు కేవలం 298 రూపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు. ఈ పథకంలో లక్ష రూపాయల విలువ చేసే పశువులకు కూడా ఇన్సూరెన్స్ చేసే అవకాశం ఉందన్నారు. 6000 విలువచేసే గొర్రెలు, మేకలకు ప్రీమియం ఒక సంవత్సరానికి 180 రూపాయలు కాగా, రైతు కేవలం 27 రూపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు. రెండు సంవత్సరాలకు 270 రూపాయలు కాగా రైతు కేవలం 40/ రూపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు. మూడు సంవత్సరాలకు 375 రూపాయలు కాగా, రైతు కేవలం 56 రూపాయలు చెల్లించవలసి ఉంటుంది. పశువుకు చెవిపోగు వేయించి బీమాలో నమోదు చేయించుకోవాలన్నారు. చెవిపోగు పోతే పశుసంవర్ధక శాఖ సిబ్బందికి సమాచారం అందిస్తే మరొకటి వేసి బీమాలో నమోదు చేస్తారన్నారు. బీమా చేయించిన పశువులు ఏ కారణం చేత అయినా మృతి చెందినట్లయితే, వెంటనే సంబంధిత పశువైద్యాధికారికి తెలియచేయాలన్నారు. పశువైద్యాధికారి పోస్టుమార్టం నిర్వహించి రిపోర్టు సమర్పించాల్సి ఉంటుందని వైద్యాధికారిణి భారతి తెలిపారు.



ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో టిడిపిలో చేరిన కార్యకర్తలు

# సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ..**

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 18 :**
నవ్యాంధ్రప్రదేశ్ సృష్టికర్త సీఎం చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వం విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని 89 పెద్దూరు నుంచి ఆంబుర్ రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. పెద్దూరు నుంచి 15 కిలోమీటర్ల మేర తమిళనాడు అంబురుకు రోడ్డు ఏర్పాటుతో ఆర్థిక అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం గ్రామంలోని 16 కుటుంబాలు వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని కార్యకర్తలు తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో కోట్ల రూపాయల నిధులతో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చెరువు చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ ఆనంద రెడ్డి, కార్యదర్శి రామరాజు నాయక్, నేతలు డాక్టర్ వెంకటేష్, సత్యేంద్ర శేఖర్,కృష్ణ నాయక్, నందా రెడ్డి, సత్తి ,లోకేష్, సుబ్రహ్మణ్యం, మనోహర్, గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఆంబుర్ రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితరులు

# ప్రజాభ్యున్నతికి పాటుపడ్డ మహోన్నతుడు ఎన్టీఆర్

**రాజకీయాలకే వన్నె తెచ్చిన రామారావు..**
**ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి సభ..**
**టిడిపి నాయకులు**

**పామిడి (తెలుగోడు), జనవరి 18 :**
సినిమా రంగంలో ప్రత్యేక గుర్తింపును సంపాదించి రాజకీయాల్లోకి వచ్చిన ఆనతి కాలంలోనే ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన నందమూరి తారక రామారావు ప్రజాభ్యున్నతికి పాటుపడ్డ మహోన్నతుడని పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెటు యార్డు మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకరచౌదరీ, టిడిపి క్లష్టర్ ఇంచార్జ్ జింకల సంజీవకుమార్ కొనియాడారు. టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం పట్టణంలోని రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు పండ్లు



రోగులకు బ్రెడ్లు, పండ్లు అందజేస్తున్న టిడిపి నాయకులు



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి కాంగ్రెష్ అరాచ పాలనకు వ్యతిరేకంగా టిడిపిని స్థాపించిన ఎన్టీఆర్ ప్రజాభిమానంతో అధికారాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మద్యపాన నిషేధం, రూ.2లకు కిలో బియ్యం వంటి పథకాలను అమలు చేసి నిరుపేదల సంక్షేమానికి కృషి చేసిన మహానేత ఎన్టీఆర్ అన్నారు. నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ దేశంలో తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసి రాష్ట్రానికి అందించిన సేవలు రాజకీయాలకే వన్నె తెచ్చాయంటూ ప్రతిఒక్కరూ ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ రూరల్ కన్వీనర్లు బొమ్మా మోహన్, సురేష్ రెడ్డి, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌసుపీర, మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, నాయకులు రాజేష్ నాయక్, కరూరు శివశంకర్, గాదిలింగగౌడ్, ఆనంద్, మారుతీవరప్రసాద్ రెడ్డి, వెంకటేష్, సుదర్శన్, బోయ శేఖర్. దేవదాస్, రంగస్వామి, రాజు, శ్రీనివాసులు, సుంకప్ప, నిరంజన్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్

**ఎన్టీఆర్‌కు ఘన నివాళులు..**
**టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున,**
**నరసాపురం ప్రసాద్..**

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 18 :**
తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానుభావుడు నందమూరి తారక రామారావు అని టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున, నరసాపురం ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన బెళుగుప్ప లో టీడీపీ మండల నాయకులు దివంగత ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతిని పురస్కరించుకుని ఘన నివాళి అర్పించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బెళుగుప్ప కు చేరుకొని ఎన్టీఆర్ విగ్రహానికి భారీ గజమాలను, పూలమాలలో వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా నాయకుల మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు నరసాపురం ప్రసాద్, ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ సినీరంగంలో దేవతలు పురాణ పాత్రలకు జీవం పోసి రాజకీయ రంగంలో పేదల పాలిటి దేవుడిగా నిలిచిన అపూర్వ వ్యక్తిత్వం కలిగిన మహా నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. దేవుడంటే ఇలా ఉంటాడని, ప్రజల హృదయాల్లో నిలిచిన మహానుభావుడు



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తున్న టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, నరసాపురం ప్రసాద్, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి

ఎన్టీఆర్ అని కొనియాడారు.ట పార్టీని స్థాపించి అనతి కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి పేదల గుండెల్లో నిలిచిన మహానుభావుడన్నారు. పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం, మద్యపాన నిషేధం, ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, నాయకుడంటే ఇలా ఉండాలని నిరూపించాడన్నారు. పదవిని కాదు, ప్రజలను ప్రేమించిన నాయకుడు, అధికారాన్ని కాదు సేవను ఆరాధించిన మహానేత అని కొనియాడారు. అనంతరం ఎన్టీఆర్ అమర్ రహే హై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకుల మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నరసాపురం తూమాటి ప్రసాద్, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, మాజీ వైస్ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప, సీనియర్ నాయకులు వెంకటాద్రిపల్లి సునీల్, నరసాపురం మురళి, వెంకటేష్, హనుమంత రాయుడు, విరుపాపల్లి రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ కంచిరాముడు, ధనుంజయ రెడ్డి, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ఎం. ధనుంజయ, బాలాజీ, జడ్పీ హైస్కూల్ ఎసచవతీతీచంసి కమిటీ చైర్మన్ రుద్రయ్య,గ్రామ కమిటీ అధ్యక్షుడు యన్. తిప్పేస్వామి, అంగడి శ్రీరాములు, గుండ్లపల్లి మాజీ సర్పంచ్ శివప్ప, ఓబులేసు, నరసాపురం నరిగన్న, సురేష్, అశోక్, ఆవులెన్న ఎర్రిస్వామి, వెంకటస్వామి, గంగవరం మారుతి, ఇతర నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీటీసీ కంచిరాముడు, నాయి బ్రాహ్మణుల సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ధనుంజయ, ధనుంజయ రెడ్డి

# ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న ఎన్టీఆర్

**ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి ..**

**యాడికి (తెలుగోడు), జనవరి 18 :**
సినిమా రంగంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించి రాజకీయాల్లోకి వచ్చిన ఆనతి కాలంలోనే ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న మహా నాయకుడు విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు దడియాల ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 30 వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం యాడికి బస్టాండ్ సర్కిల్‌లోని నందమూరి తారక రామారావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ యాదవ్ మాట్లాడుతూ అప్పటి కాంగ్రెష్ అరాచ పాలనకు వ్యతిరేకంగా టిడిపిని స్థాపించిన ఎన్టీఆర్ ప్రజాభిమానంతో అధికారాన్ని



రామారావు విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ యాదవ్, నాయకులు

చేపట్టడం జరిగిందన్నారు. మద్యపాన నిషేధం, రూ.2లకు కిలో బియ్యం వంటి పథకాలను అమలు చేసి నిరుపేదల సంక్షేమానికి కృషి చేసిన మహానేత ఎన్టీఆర్ అన్నారు.
నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ దేశంలో తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసి రాష్ట్రానికి అందించిన సేవలు రాజకీయాలకే వన్నె తెచ్చాయంటూ ప్రతిఒక్కరూ ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు దడియాల ఆదినారాయణ యాదవ్ తోపాటు , రంగయ్య, విశ్వనాథ్ , రూపు లేని రాజశేఖర్ నాయుడు. చిట్టిబాబు. మైనార్టీ నాయకుడు మహమ్మద్ రఫీ, ఆదినారాయణ, సుభహాన్. మధు రాజు. రామచంద్ర. లక్ష్మణ్, శరభ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి రహమతుల్లా. రామారావు. తదితరులు పాల్గొన్నారు.



రామారావు విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ యాదవ్, నాయకులు

# సేంద్రియ ఎరువులతోనే అధిక దిగుబడులు

**బీజామృతం, జీవామృతంతో విత్తన శుద్ధి..**

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 18 :**
సేంద్రియ ఎరువులతోని అధిక దిగుబడులు సాధించవచ్చునని టి. ఐసిఆర్ పి వన్నూరుస్వామి,వై. రాము పేర్కొన్నారు. ఆదివారం కళ్యాణదుర్గం డివిజన్ బెళుగుప్ప మండలం పరిధిలోని రామసాగరం గ్రామంలో సిటీ అండ్ ఐఓ డిపిఎం లక్ష్మానాయక్ ఆదేశాల మేరకు రామ్ సాగరం గ్రామానికి చెందిన రైతు ఎర్రిస్వామి చీనీ తోటలో ఏటీఎం మోడల్ సౌయింగ్ చేయడం జరిగింది. ప్రధాన పంటలకు సంబంధించిన 10రకాల విత్తనాలు, 20 రకాలు 5 శాతం బయోడైవర్సిటీ విత్తనాలకు బీజామృతంతో విత్తన శుద్ధి చేసి ఘనజీవామృతం వేసి విత్తనాలు పెట్టడం జరిగింది. ఏటీఎం మోడల్ వేసుకోవడం వలన నిరంతరం సంవత్సరం పొడవునా ఆదాయం వస్తుందని, నేల బాగా తయారీ అవుతుందని చీడ పురుగు నివారణ అవుతాయని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎర్రే గౌడ్, రైతులు ఎఫచవతీతీచ వన్నూరుస్వామి, ఎం.టి శివశంకర్, ఎల్ వన్ మారెన్న పాల్గొన్నారు.



రామసాగరంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టిడిపి నేతలు

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 18 :**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత ఎన్టీఆర్ 30 వ వర్ధంతి టిడిపి నేతలు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని 23 పంచాయతీల్లోని గ్రామాల్లో ఎన్టీఆర్ చిత్రపటానికీ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహానికి విశేష పూజలు చేసి మాట్లాడారు. రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి , ఇల్లు లేని వారికి స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మాణాలు చేపట్టారన్నారు. ఎన్టీఆర్ చిరుస్థాయిగా తెలుగు ప్రజలను గుండెల్లో నిలిచిపోతారన్నారు. ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, కార్యదర్శి రామరాజు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నరసింహులు, నేతలు సీతాపతి రామ్మూర్తి, చిన్నకృష్ణ, చలపతి,గుర్రప్ప, వెంకట్రామ గౌడు, కృష్ణ నాయక్, మహమ్మద్ రఫీ, విశ్వనాథ్, జయశంకర్,రవిరెడ్డి ,రామకృష్ణప్ప, రఘు ,నందా రెడ్డి, విజయ్ రెడ్డి, బాలరాజు , సుబ్రి, అవినాష్ రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి,నియాజ్, మురళీమోహన్, లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసిన జిల్లా టిడిపి నాయకులు రాయల్ మురళి



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్

# కార్పొరేట్ నియంతృత్వానికి వ్యతిరేకంగా 12న దేశవ్యాప్త సమ్మె

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్**

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 18 :**
దేశంలోని 40 కోట్ల మంది కార్మికుల హక్కులను కార్పొరేట్ యజమానుల పాదాల కింద నలిపివేయాలనే లక్ష్యంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మిక సంస్కరణలు కాదని, అవి కార్పొరేట్ దోపిడీకి చట్టబద్ధ ముద్ర మాత్రమేనని సిఐటియు అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ తీవ్రంగా విమర్శించారు. ఈ కార్మిక వ్యతిరేక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెలో అనంతపురం జిల్లా కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన ఆఫీస్ బేరర్స్ సమావేశంలో మాట్లాడుతూ, వందేళ్ల కార్మిక ఉద్యమాల ద్వారా సాధించుకున్న హక్కులను ఒక్క కలంతో తుడిచిపెట్టడమే లేబర్ కోడ్ల అసలైన ఉద్దేశమని అన్నారు. ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్?ను పక్కనపెట్టి, పార్లమెంట్?లో ప్రతిపక్షాన్ని అణిచివేసి, ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతూ ఈ చట్టాలను ఆమోదింపజేయడం నియంతృత్వ పాలనకు నిదర్శనమని ధ్వజమెత్తారు.
ఫిక్స్‌డ్ టర్మ్ ఉపాధి పేరుతో శాశ్వత ఉద్యోగాల నాశనం, హైర్ అండ్ ఫైర్ విధానంతో ఉద్యోగ భద్రత అంతమొందింపు, కనీస వేతనాన్ని నిర్వచించకుండా కార్మికుడిని ఆకలిచావుకు నెట్టడం, ట్రేడ్ యూనియన్ హక్కులపై ఆంక్షలు, కాంట్రాక్టు--వలస కార్మికులపై నిర్బంధంలేని దోపిడీ, ఈఎస్?ఐ, ఈపీఎఫ్?, గ్రాట్యుటీ వంటి సాంఘిక భద్రతా చట్టాల నిర్వీర్యం, తనిఖీ వ్యవస్థ రద్దు చేసి యజమానుల సెల్ఫ్ సర్టిఫికేషన్?కు చట్టబద్ధత కల్పించడం ద్వారా కార్మిక వర్గాన్ని పూర్తిగా నిరాధారులుగా మార్చడమే ఈ కోడ్ల లక్ష్యమని అన్నారు.
మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల కోసం పాలన సాగిస్తూ కార్మికుల జీవితాలపై బుల్డోజర్లు నడుపుతోందని, లేబర్ కోడ్లు కార్మిక వర్గంపై బహిరంగ యుద్ధ ప్రకటనతో సమానమని స్పష్టం చేశారు. నాలుగు లేబర్ కోడ్ల రద్దు, పాత కార్మిక చట్టాల పునరుద్ధరణ, గౌరవప్రదమైన కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సాంఘిక భద్రత, ట్రేడ్ యూనియన్ హక్కుల సంపూర్ణ అమలే లక్ష్యంగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కుల మత వర్గ భేదాలు లేకుండా కార్మికులు, ఉద్యోగులు, ప్రజలంతా ఏకమై పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు గట్టి రాజకీయ సమాధానం ఇవ్వాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.వి. నాయుడు, ఆఫీస్ బేరర్స్ నాగమణి, నాగభూషణం,రామాంజనేయులు, ముత్తుజ, సాకే నాగరాజు, నరసింహారెడ్డి, ఉమా గౌడ్, శ్రీనివాసులు, ఏటీఎం నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



బలి ఇవ్వడానికి దున్నపోతుకు పూజ చేస్తున్న వడ్డెర కాలనీ వాసులు

## వడ్డెర కాలనీలో వైభవంగా బొడ్రాయి పండుగ

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 18 :** మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. డిసెంబర్లో పెద్దమ్మ ఆలయం వద్ద ప్రతిష్ఠించిన బొడ్రాయికి 21రోజులు కావడంతో శనివారం అర్ధరాత్రి కాలనీవాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయం ప్రకారం బొడ్రాయి వద్ద దున్నపోతులు, మేకపోతులు, పొట్టేలను జంతుబలి ఇచ్చారు. ఆదివారం ఉదయం పెద్ద మాలయం వద్ద భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు

## నేటి నుండి మాఘ పుణ్యమాసం

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 18 :** తెలుగు ప్రజలకు అత్యంత ప్రీతికరమైన, పవిత్రమైన మాఘమాసం నేటి నుండి ప్రారంభం కానుంది. పాపాలను హరించి, పుణ్యఫలాన్ని ప్రసాదించే ఈ మాసంలో మహిళలు తెల్లవారుజామునే మాఘ స్నానాలు ఆచరించి దేవాలయాలు దీపారాధన చేయనున్నారు. మాఘమాసం ప్రారంభం కావడం వల్ల బత్తలపల్లిలోని లక్ష్మీవెంకటేశ్వరుడు, శ్రీలలితాత్రిపుర సుందరీ సమేతా ఓంకారేశ్వర దేవాలయంలో శివదీక్షా పరులు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. పోట్లమర్రి,ముష్టూరు శివాలయంలు, గంటాపురం అప్పస్వామి,దంపెట్ల చెన్నకేశవాలయం,డి. చెర్లోపల్లి సిద్దేశ్వరాలయం, మాల్యవంతం, రామాపురం, కోడేకండ్లలలో వీరనారాయణస్వామి దేవాలయాలు, సంజీవపురం కాటికోటేశ్వర క్షేత్రం, సంఘమేశ్వర క్షేత్రంలలో మహిళలు మాఘస్నానాల నంతరం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. సంఘమేశ్వరంలో సతీసమేతంగా నవగ్రహాలు ఉండడంతో భక్తులు అధికంగా అక్కడికే వెళ్లి పూజలు నిర్వహించనున్నారు.

**నేటి నుండి ఓంకారేశ్వరుని ఆలయంలో మాఘమాస పూజలు**



బత్తలపల్లిలోని శ్రీ లలితా త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వరుని ఆలయంలో సోమవారం నుండి ఫిబ్రవరి 15వ తేదీ వరకు మాఘమాస పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ శాశ్వత ధర్మకర్త కోటి సూర్యప్రకాష్ బాబు పేర్కొన్నారు. ఈనెల 19న తొలి సోమవారం స్వామివారికి ప్రాత:కాల అభిషేకాలు, 26న రెండవ సోమవారం ఉదయం అభిషేకాలు, సాయంకాలం పార్థివలింగ ఆరాధన (మట్టి లింగం),ఫిబ్రవరి 2న మూడవ సోమవారం నవధాన్యాలతో నవగ్రహ పాశుపత రుద్రాభిషేకం, ఫిబ్రవరి 9న నాల్గవ సోమవారం ఉదయం అభిషేకాలు, సాయంత్రం సహస్రలింగ అభిషేకాలు,16 న ఐదవ సోమవారం శివారాత్రి మరుసటిరోజు భస్మాభిషేకం, 15న మహా శివరాత్రి పర్వదినాన ఉదయం 4.30కు సుప్రభాతం, అభిషేకాలు,లింగోద్భవ కాలంలో రుద్రభిషేకాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

# చరిత్ర తిరగరాసిన యుగపురుషుడు ఎన్టీఆర్

### ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు.. అగళి మండలం టిడిపి నాయకులు.



అగళిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

**అగళి (తెలుగోడు), జనవరి 18 :** ఆంధ్రప్రదేశ్ చరిత్రను తిరగరాసిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని మండలంలోని టిడిపి నాయకులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, రాజకీయ దురంధరుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి జెడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్ తిప్పేస్వామి ఆధ్వర్యంలో మండల టిడిపి శ్రేణులు రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా జోహార్ ఎన్టీఆర్ అనే నినాదాలతో బస్టాండ్ ప్రాంగణాన్ని హోరెత్తించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయాలకే వన్నెతెచ్చిన మహనీయుడన్నారు. చలనచిత్ర రంగంలో ప్రత్యేక గుర్తింపు పొంది ప్రజాభిమానంతో టిడిపిని స్థాపించిన తొమ్మిది నెలలకే ముఖ్యమంత్రి పదవిని అధిరోహించి మద్యపాన నిషేధం రెండు రూపాయల కిలో బియ్యం ఇలా అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసి పేదల సంక్షేమానికి కృషిచేసారని ప్రజాభ్యున్నతికి రాజకీయ చలనచిత్ర రంగాల్లో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు టిడిపి కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





అగళిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

# నాగదేవతకు ప్రత్యేక పూజా కార్యక్రమం

**అగళి (తెలుగోడు), జనవరి 18 :** అగళి మండల కేంద్రంలోని వాల్మీకి సర్కిల్ నుండి తహసీల్దార్ కార్యాలయనికి వెళ్ళు రోడ్డు పక్కన నాగదేవత దేవాలయంలో విగ్రహాలను ఎస్.సి కాలనీ వాసులు,అన్నదమ్ములు ఘనంగా ప్రతిష్టించారు. ఈ సందర్భంగా అగళి గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, లాయర్ రాజశేఖర్, డాక్టర్ గురుప్రసాద్, అగళి ఇండియన్ పెట్రోల్ బంకు నిర్వాహకులు విజయలక్ష్మి లక్ష్మీపతి, పూజారి నరసింహప్ప వీరందరూ కలిసి కట్టుగా ముందుండి అన్నదమ్ముల సహకారంతో శిథిలావస్తలో ఉన్న నాగదేవత గుడిని అత్యంత సుందరంగా నాగదేవత దేవాలయాన్ని నిర్మించారు.గత 40 సంవత్సరాల క్రితం పెద్దలు ఆ స్థలంలో నాగదేవత గుడిని నిర్మించారు.అప్పటినుండి నేటి వరకు ఇంటి దేవతగా భావిస్తూ పూజించ సాగారు. వారసుదారులు నేడు శిథిలావస్థలో ఉన్న నాగదేవత గుడిని పెద్దగా నిర్మించాలని కృత నిశ్చయంతో గుడికట్టు అన్నదమ్ములు అందరూ కలిసికట్టుగా కూర్చొని మాట్లాడుకుని ఇంటింటికి ఆర్థిక పరంగా అందరూ విరాళాలు వేసుకొని గత సంవత్సరం క్రితమే శాస్త్రోక్తంగా వేద పండితుల మధ్య వేదమంత్రోచ్చరణల మధ్య విగ్రహాలను తీసి శుద్దజలం లో వుంచారు. అప్పటినుండి పెద్దల సమక్షంలో కొత్తగా నాగదేవత ఆలయాన్ని నిర్మించారు.నలభై ఎనిమిది రోజుల క్రితం డిసెంబర్ 2న కొత్తగా నాగదేవత విగ్రహాలను ఏర్పాటు చేయించి అందరూ కలిసికట్టుగా ఆలయానికి అరటి, మామిడాకుల తోరణాలు వివిధ రకాల పూలతో అలంకరించి నవగ్రహ పూజ,గణపతి పూజ, అభిషేకం ప్రత్యేక పూజలు,అగ్నిగుండం హోమం నిర్వహించి, నాగదేవత విగ్రహాలను భక్తిశ్రద్ధలతోప్రతిష్ఠించారు. ప్రతిష్టించిన రోజు నుండి నలభై ఎనిమిది రోజుల పాటు ప్రతి ఇంటి నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహాలను ప్రతిష్టించి ఆదివారానికి నలభై ఎనిమిది రోజులు పూర్తై నందున మండలి పూజగా నేడు అన్నదమ్ములందరూ కలిసికట్టుగా ఆదివారం వేద పండితుల మధ్య వేదమంత్రాలు మధ్య నాగదేవత విగ్రహాలకు ప్రత్యేక విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు.వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు



అన్న ప్రసాదాన్ని సేవిస్తున్న భక్తులు



ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నినాదాలు చేస్తున్న నాయకులు

## తెలుగుజాతి గౌరవానికి అంకితమైన ఎన్టీఆర్

### ముదిగుబ్బలో ఎన్టీఆర్‌కు ఘన నివాళులు..

**ముదిగుబ్బ (తెలుగోడు), జనవరి 18 :** ముదిగుబ్బలో ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన మహానేత, యుగపురుషుడి విగ్రహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు సంఘం నాయకులు రమేష్ బాబు, మండల కన్వీనర్ ప్రభాకర, సూరి, సోమల వినోద్, అన్నమనేని బాబి తదితరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్టీఆర్ చిత్రపటానికి నమస్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుత. తెలుగుజాతికి రాజకీయ స్వాభిమానం నేర్పిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. సినిమా రంగం నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టి సామాన్య ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు ఎన్టీఆర్ మాత్రమేనని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, మహిళల సాధికారత, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన ప్రవేశపెట్టిన రెండు రూపాయలకే కిలో బియ్యం, మండల వ్యవస్థ, వృద్ధాప్య పెన్షన్ పథకాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో రాష్ట్ర రాజకీయాల్లో చారిత్రాత్మక మార్పుకు బాటలు వేసిన ఎన్టీఆర్ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకే తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు "ఎన్టీఆర్ అమరుడు", "తెలుగుదేశం జిందాబాదు అంటూ నినాదాలు చేస్తూ మహానేతకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎన్టీఆర్‌కు శ్రద్ధాంజలి ఘటించారు.



ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మండల టిడిపి కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి

## తెలుగువారి గుండెల్లో నిలిచిన ధ్రువతార ఎన్టీఆర్

### మండల టిడిపి నేతలు..

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 18 :** తెలుగు రాష్ట్రాల్లో రాజ్యాధికారం సామాన్యులకు దక్కాలన్న ఎన్టీఆర్ ఆశయం వల్లే నేడు అన్ని వర్గాల వారు చట్టసభల్లో ఉన్నారని బత్తలపల్లి మండల తెలుగుదేశం పార్టీ నేతలు పేర్కొన్నారు. మండల కేంద్రమైన బత్తలపల్లిలో ఆదివారం ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలికి ర్యాలీగా చేరుకొని కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు టిడిపి నేతలు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు ప్రజలలో ఎన్టీఆర్ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఎన్టీఆర్ టిడిపిని స్థాపించిన తర్వాతనే అన్ని వర్గాల వారు చట్టసభలకు వెళ్లగలుగుతున్నారన్నారు. రాజకీయాల్లో ఎన్టీఆర్ చూపిన మార్గంలోనే వెళ్తే విజయం సాధించవచ్చునన్నారు. ఎన్టీఆర్ ఆత్మ తెలుగుదేశం పార్టీతో తెలుగు ప్రజల మధ్యనే ఎప్పటికీ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణరెడ్డి, క్లస్టర్ ఇంచార్జులు కాకర్ల సురేంద్ర, నెట్టెం రమణ, అయ్యప్ప, సుబ్బరాయుడు, చల్లా శ్రీనివాసులు, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ముళ్లగూరి వెంకటేష్, బోయపాటి రాము, బాసికొండ రవీంద్ర, బత్తల మనోజ్,కేశవ, నాగభూషణ, తరిగోపుల చౌదరి, సదాశివ, ప్రతాప్,వీర, చంద్రశేఖర్, శ్రీరాములు,టైలర్ రఫీ, గురుప్రసాద్,సూరి, గడిపూటి బాబు, చౌదరి,ఎల్ఎస్ సుభాన్,హరి, శ్రీరాములు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టిడిపి నేతలు

# ఎన్. టి. రామారావుతోనే పేదలకు సంక్షేమ పథకాలు

### మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.. గజమాలతో స్వాగతం..

**అమరాపురం (తెలుగోడు), జనవరి 18 :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్. టి. రామారావు దేశంలోనే ప్రప్రథమంగా బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని రాష్ట్ర తెలుగుదేశం ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. ఎన్. టి. రామారావు 30వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఆదివారం అమరాపురం మండలం గొల్లమారనపల్లి గ్రామంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి గజమాల పూలమాలలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1982లో తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 నెలల వ్యవధిలోనే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎన్. టి. రామారావు 2 రూపాయల కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల కు అన్నం రుచి చూపించారని ఎన్. టి. రామారావు స్వగృహం పథకం క్రింద ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మాణం చేయించారని తెలిపారు. అప్పటిలో ఎఫ్. పి. షాపుల ద్వారా పేద ప్రజలకు చీరలు, పంచలు, దోసిలు అందజేశారని గుర్తు చేశారు. ఆయన అడుగుజాడల్లో ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,సూపర్ సిక్స్ పథకం అమలు చేసిందని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆడబిడ్డ సహాయనిధి.., అన్నదాత సుఖీభవ, పింఛన్లు, తల్లికి వందనం, పథకాలు ప్రజలకు అందుతు న్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు రత్నమ్మ నరసింహా మూర్తి, మడకశిర నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, వలస పంచాయితీ కన్వీనర్ నాగరాజు, వి అగ్రహారం పంచాయతీ కో కన్వీనర్ నవీన్ కుమార్, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, జెడ్పిటిసి సోరక్క నరసింహమూర్తి,, తెలుగు యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్ వారు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్. టి. రామారావు వర్ధంతి సందర్భంగా ఆయన ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ నాయకులు వీరప సముద్రం మంజునాథ్, చిట్టనడుకు మహాలింగప్ప నిద్ర గట్ట సర్పంచ్ లోకేష్, మదన కుంట రఘు, హేమావతి మాజీ సర్పంచ్ కుమారస్వామి, తిప్పన్నా, నిద్ర గట్ట మాజీ సర్పంచ్ హనుమంతరాయ, క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి గజమాలతో స్వాగతం పలుకుతున్న గొల్ల మారనపల్లి తెలుగుదేశం నాయకులు రామారావు వర్ధంతి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి




సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



సభలో మాట్లాడుతున్న మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి , మడకశిర నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్ , మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా , నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు

## నేడు అగళిలో పశు వైద్య శిబిరం

### రైతులు సద్వినియోగం చేసుకోవాలి.. వెటర్నరీ అసిస్టెంట్ శివకుమార్



**అగళి (తెలుగోడు), జనవరి 18 :** మండల వ్యాప్తంగా ఈనెల 19 నుండి 31వ తారీకు వరకు ఆయా గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ సిబ్బంది షెడ్యూల్ ప్రకారం పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వెటర్నరీ అసిస్టెంట్ శివకుమార్ తెలిపారు. పాడి పశువుల రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపాన వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గొర్రెలు, మేకలు, దూడలు,పాడి పశువులకు నట్టల నివారణ మందులు తాగించడం, పశువులకు టీకా మందులు వేయటం, అనారోగ్యంగా ఉన్న పశువులకు వైద్యం చేస్తామని అన్నారు. పశువులకు, గొర్రెలు,మేకలకు పశువులకు బీమా చేయిస్తామన్నారు. పశు వులకు బీమా చేయించుకుంటే వారి పశువులు ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యం వతో మరణించినట్లయితే, వారికి పూర్తి నష్టపరిహారం చెల్లిస్తారన్నారు. పశు బీమా పథకం ప్రీమియంలో 85 శాతం రాయితీ ఉంటుందన్నారు. 15,000 విలువ చేయు పశువుకు ప్రీమియం 960 కాగా, అందులో రైతు కేవలం 149 రూపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు. 30,000 రూపాయలు విలువ చేసే పశువులకు ప్రీమియం 1920 రూపాయలు కాగా, రైతు కేవలం 298 రూపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు. ఈ పథకంలో లక్ష రూపాయల విలువ చేసే పశువులకు కూడా ఇన్సూరెన్స్ చేసే అవకాశం ఉందన్నారు. 6000 విలువచేసే గొర్రెలు, మేకలకు ప్రీమియం ఒక సంవత్సరానికి 180 రూపాయలు కాగా, రైతు కేవలం 27 రూపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు. రెండు సంవత్సరాలకు 270 రూపాయలు కాగా రైతు కేవలం 40 రూపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు. మూడు సంవత్సరాలకు 375 రూపాయలు కాగా, రైతు కేవలం 56 రూపాయలు చెల్లించవలసి ఉంటుంది. పశువుకు చెవిపోగు వేయించి బీమాలో నమోదు చేయించుకోవాలన్నారు. చెవిపోగు పోతే పశుసంవర్ధక శాఖ సిబ్బందికి సమాచారం అందిస్తే మరొకటి వేసి బీమాలో నమోదు చేస్తారన్నారు. బీమా చేయించిన పశువులు ఏ కారణం చేత అయినా మృతి చెందినట్లయితే, వెంటనే సంబంధిత పశువైద్యాధికారికి తెలియచేయాలన్నారు.



ఎన్జీజీఓ నేతలకు సన్మానం చేస్తున్న దృశ్యం

## ఎన్జీజీఓ నేతలకు ఘన సన్మానం

**ఎమ్మిగనూరు (తెలుగోడు), జనవరి 18 :**
నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కర్నూలు జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన యం.సురేష్ వర ప్రసాద్, ఎమ్మిగనూరు తాలూకా సహాయ కార్యదర్శిగా ఎన్నికైన బనవాసి యం.వినోద్ కుమార్‌ను ఆదివారం సాయంత్రం దళిత నేతలు, కెవిపియస్ జిల్లా అధ్యక్షులు యస్. దేవసహాయం, డా.బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటీ ఛైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ ఆధ్వర్యంలో పలువురు నేతలు ఘనంగా సత్కరించారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటం అందజేసి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధనకై, సమస్యల పరిష్కారానికి కృషి చేసి అందరి మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దళిత రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్, బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా కార్యదర్శి కదిరికోట వెస్లీ సునీల్, టీచర్ ఎరుకల కృష్ణ, దళిత జాగృతి అధ్యక్షులు రోజా ఆర్ట్స్ ఉసేని, పాస్టర్ రెవ.కదిరికోట ప్రభు దాసు పాల్గొన్నారు.



## యువకవి దుంపాల వీరేషకు ఘన సత్కారం

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 18 :**
సాహిత్య పరిమళాలతో సాగిన సాహితీ సంస్కృతిక వేడుకలో యువ కవి దుంపాల వీరేష ప్రతిభకు ఘనమైన గుర్తింపు లభించింది. గోరంట్లలో నిర్వహించిన శ్రీ ప్రజాకవి యోగి వేమన 374వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సాహితీ కార్యక్రమంలో కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం నాగలాపురం గ్రామానికి చెందిన యువ కవి దుంపాల వీరేష "పల్లె పలుకుల్లో పరమార్థం" అనే కవితను హృద్యంగా కవితాగానంగా వినిపించి సభికుల మన్ననలు పొందారు. పల్లె సంస్కృతి, జీవనతత్వం, వేమన సందేశాల సారాన్ని సరళమైన భాషలో హృదయాన్ని తాకే విధంగా ఆవిష్కరించిన ఈ కవితా గానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువ కవి దుంపాల వీరేష సాహిత్య ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు అతనిని జ్ఞాపిక, శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు సాహితీవేత్తలు, కవులు, కళాభిమానులు హాజరై యువ కవి ప్రతిభను ప్రశంసించారు. ఇటువంటి సాహితీ కార్యక్రమాలు యువతలో సాహిత్య ఆసక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వక్తలు అభిప్రాయపడ్డారు.



కవితాగానం చేస్తున్న యువకవి దుంపాల వీరేష




యువకవి దుంపాల వీరేషను సన్మానిస్తున్న ప్రముఖులు

## ఘనంగా ఎన్టీ రామారావు వర్ధంతి వేడుకలు

*జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య..*

**కౌతాళం (తెలుగోడు) 18:**
కౌతాళంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మంత్రాలయం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు రామారావు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. పేద బడుగు బలహీన వర్గాలక ఆశాజ్యోతి, పట్వారీ వ్యవస్థను రద్దు చేస్తూ మహిళలకు సమాన అస్తి హక్కు కల్పిస్తూ ప్రతి పేదవాడికి కూడూ గూడా ఉండాలని పార్టీ స్థాపించిన ఆనతి కాలంలోనే అధికారం చేపట్టి తెలుగువారి ఆత్మగౌరవం దేశ నలుమూలల చాటిన రామారావు తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర వేశారన్నారు. ఆయన ఆశయాలు మరింతగా మనమందరం కలిసికట్టుగా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్లు అల్లూరి వెంకటపతిరాజు, బోయ మారెప్ప, టి. పి.సి ఛైర్మన్ టిప్పుసుల్తాన్, వల్లూరి పట్టాభి, యువ నాయకులు సతీష్ నాయుడు, సౌద్రి బసవరాజు,శివ చూడి, రామలింగ, డా "రాజానందు, కురువ ఈరణ్ణ, సన్నప్ప,భూషణ్ గౌడ్, లక్కే గోవిందు, రామన్న గౌడ్, అయ్యప్ప, నరసన్న, ఈరణ్ణ, అల్లయ్య, కురువ నాగేష్, ఈడిగా హనుమంతు, కకమ్ మల్లయ్య, గిరి ముకన్న, గుండప్పా, సుభాన్ గోవిందప్పా, మారెప్ప, నరసింహులు, నభిసాబ్, తిక్కయ్య, బసవరాజు, గిడ్డయ్య, రమేష్, తొవి శంకర్, మాధవరెడ్డి, మహానంది, గోపాల్ ,తిమ్మయ్య,ముకన్న మొదలగు తెలుగు యువత కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య, నాయకులు, కార్యకర్తతు



ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం. ఎన్టీఆర్ వర్ధంతి సభలో మాట్లాడుతున్న టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున

# ఆంధ్రుల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

### టీడీపీలో రెండు వర్గాలు. వేర్వేరుగా వర్ధంతి వేడుకలు ..

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 18 :**
పెద్దకడబూరు గ్రామంలో ఆంధ్రుల ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను ఆదివారం టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ నేత హనుమంతరెడ్డి వర్గీయులు వేర్వేరుగా నిర్వహించారు. స్తానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో టీడీపీలోని రెండు వర్గాల నాయకులు వేర్వేరుగా టీడీపీ జెండాను ఎగుర వేశారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన వేర్వేరు సమావేశాలలో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గవిగట్టు ఈరన్న, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిగుడ్ల ఏసేపు, సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, ఆర్టీఎస్ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు, కోసిగి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు బొగ్గుల తిక్కన్న టీడీపీ మండల ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దేశ వ్యాప్తంగా చాటి మహానీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో మొదటి సారిగా బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు ఘనుడు నందమూరి తారక రామారావు అని ప్రశంసించారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయ పదవులలో కూర్చోబెట్టిన ఎన్టీఆర్ ఎందరో సామాన్యులకు రాజకీయ బిక్ష పెట్టారని గుర్తు చేశారు. అప్పటి వరకు రాష్ట్రంలో పాతుకుపోయిన నియంతృత్వ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా టీడీపీ పార్టీని స్థాపించి అతి కొద్ది రోజుల్లోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అవరోధించి ఏపీ రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొని వచ్చారన్నారు. పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచిపోయారన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. విభేదాలు పక్కనబెట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయానికి కలిసి కట్టుగా పని చేసి సత్తా చాటుదామని కోరారు.

అయితే టీడీపీ సీనియర్ నాయకులు గవిగట్టు ఈరన్న, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, బూత్ యూనిట్ ఇన్ చార్జ్ తలారి అంజీ మాత్రం టీడీపీలోని రెండు వర్గాలతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించడం విశేషం. అంతకు ముందు నరవ రమాకాంతరెడ్డి ఇంటి ఎన్టీఆర్ చిత్రపటంతో గ్రామ పుర వీధుల గుండా ఎన్టీఆర్ అమర్ హై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణకు చేరుకున్నారు.

***ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ..***

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పెద్దకడబూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు సైతం టీడీపీలోని రెండు వర్గాల నేతలు వేర్వేరుగా పండ్లు పంపిణీ చేశారు. టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గవిగట్టు ఈరన్న, సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, గ్రామ మాజీ సర్పంచ్ నరసన్న, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే టీడీపీ నాయకులు హనుమంతరెడ్డి, కోడిగుడ్ల ఏసేపు, దశరథ రాముడు, విజయ్ కుమార్, సొంటెన్న, బోయ యంకన్న, కాకి హనుమన్న రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనేత కంబదహాల్ మురళీ టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న, మునెప్ప, టీడీపీ నాయకులు వీరేష్ గౌడ్, సత్యన్న గౌడ్, నరసింహులు, నారాయణ, చంద్ర, తోవి ఈరన్న, హనుమంతు, కుంటి ఈరన్న, డీలర్లు హనుమంతు, ఆశన్న, శ్రీనివాసులు, రామలింగ, జనార్దన్, దుమ్మల శివ, బీపీ ఈరన్న, పెద్దయ్య, నరసయ్య, భీమ్ రాయుడు, తాయన్న, మాల శివ, నాగప్ప, రాఘవరెడ్డి, హజరత్ వలి, మహబూబ్ పటేల్, వడ్ల ఖాజా, కేశవ, సుధాకర్, సందీప్, ఆదాం, రామన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ చిత్రపటంతో ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ శ్రేణులు



నరవ స్వగృహంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు, పీహెచ్సీలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు



ఉరుకుంద వీరన్న స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే కెయి శ్యాంబాబు, టిడిపి మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డి
ఉరుకుంద ఈరన్న స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే కెయి శ్యాంబాబు, టిడిపి మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డి, చెన్న బసప్ప



రామారావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

## ఘనంగా రామారావు వర్ధంతి వేడుకలు

**ఎమ్మిగనూరు (తెలుగోడు), జనవరి 18 :**
ఎమ్మిగనూరు టిడిపి కార్యాలయం ప్రాంగణంలో మహాత్మా గాంధీ బ్లడ్‌బ్యాంక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి సూచనల మేరకు రామారావు వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. మొత్తం 152 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ కమిటీ సభ్యులు, ఏఎంసీ చైర్మన్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, మూడు మండలాలు మరియు పట్టణ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, శ్రీ ఎన్టీఆర్ అభిమానులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న మహిళా నాయకురాలు



రక్తదానం చేసిన వారికి ధృవపత్రాలు అందిస్తున్న టిడిపి నాయకులు

# ఉరుకుందు ఈరన్న స్వామికి ప్రత్యేక పూజలు

### ఖాదర్ లింగ స్వామి దర్గా సందర్శన.. ఎమ్మెల్యే కెయి శ్యామ్‌బాబు.. జిల్లా టిడిపి మాజీ అధ్యక్షులు తిక్కారెడ్డి..

**కౌతాళం ( తెలుగోడు ) జనవరి 18:**
కౌతాళం మండలం ఉరుకుంద శ్రీ లక్ష్మీనరసింహ స్వామి (ఈరన్న స్వామి)ని పత్తికొండ ఎమ్మెల్యే కెయి శ్యామ్‌బాబు, టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి దర్శించుకున్నారు. అమావాస్య పర్వదినం సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కెయి శ్యామ్‌బాబు, పాలకుర్తి తిక్కారెడ్డికి ఆలయ అధికారులు, పూజారులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం పూలమాలతో సన్మానించి ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు.

అమావాస్య పర్వదినం సందర్భంగా కౌతాళంలో వెలసిన శ్రీ సద్గురు ఖాదర్ లింగ స్వామిని ఎమ్మెల్యే కెయి శ్యామ్‌బాబు, టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి వారికి స్వాగతం పలికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెయి శ్యామ్‌బాబు, పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , యువ నేత నారా లోకేష్ బాబు , రాష్ట్ర ప్రజలు రైతులు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని కృపఎల్లప్పుడుడూ అందరిపై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉరుకుంద శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం మాజీ చైర్మన్ చెన్నబసప్ప ధని, కోట్రేష్ గౌడ్, సతీష్, రమేష్ గౌడ్, వెంకటరెడ్డి , కురుగోడు సిద్దు, చౌదరి, సుబ్రహ్మణ్య రాజు, అబ్దుల్ రెహమాన్, మంజునాథ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, జిల్లా మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కరెడ్డి, చెన్న బసప్పను సన్మానిస్తున్న నాయకులు



శ్రీ ఖాదర్ లింగస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కెయి శ్యాంబాబు, టిడిపి మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డి
శ్రీ ఖాదర్ లింగస్వామి దర్గాను దర్శించుకున్న టిడిపి నాయకులు

# తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డ రామారావు

## ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిద్దాం.. మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్ గురుమూర్తి:.

**రోళ్ల (తెలుగోడు), జనవరి 18 :**
తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డ, యుగపురుషుడు నందమూరి తారక రామారావు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్ గురుమూర్తి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఎన్.టి.ఆర్ తెలుగు సీనిరంగంలో మకుటం లేని మహారాజుగా వర్ధిల్లిన ఎన్టీఆర్ రాజకీయాల్లోను సంచలనాన్ని సృష్టించారని పేదలకు 2 రూపాయలుకె కిలో బియ్యం,మహిళలకు అస్తిలో సమాన హక్కు మండలి రాజ్యాంగన్ని ఏర్పాటు చేసి ప్రజలవద్దకే పాలన తెచ్చిన మహా నాయకుడు ఎన్టీఆర్.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండుంటిని సమాంతరంగా చేసి దేశంలోనే చరిత్ర సృష్టించిన గొప్ప పాలనా దక్షుడు ఎన్టీఆర్.ప్రాంతీయ పార్టిగా అవతరించిన తెలుగుదేశం పార్టీ జాతీయ భావాలతో,దేశ పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్ష పాత్ర నిర్వహించి దేశ ప్రజల మన్ననలు పొందిన అరుదైన రాజ నీతిజ్ఞుడు ఎన్టీఆర్.అని కొనియాడారు.అనంతరం ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్.గురుమూర్తి,మాజీ జడ్పీటీసీ సన్నతిమ్మప్ప టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడు,మండల క్లస్టర్ కొ-కన్వీనర్ మారుతీ,మాజీ ఎంపీపీ పాండురంగప్ప,తెదేపా బిసి సెల్ మండల అధ్యక్షులు దాసప్పపాళ్యం నాగరాజు మాజీ సర్పంచ్ క్రిష్ణమూర్తి యూనిట్ ఇంచార్జ్ హేమంత్ కుమార్,చెరువు సంఘం అధ్యక్షులు శంకర, ఈరన్న, పంచాయితీ అధ్యక్షులు శ్రీనివాస్, నాగేంద్ర, దొడ్డరప్ప నారాయణప్ప, బూత్ ఇంచార్జ్ నాగరాజు, డీలర్ మంజునాథ్, ఐటీడీపి అధ్యక్షులు నాగేంద్ర, నాయకులు రామకృష్ణ, ముదుపే గౌడ్, రాజకుమార్, నాగరాజు,మూర్తి,రియాజ్ తదితర నాయుకులు పాల్గొన్నారు..


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పిస్తున్న మాజీ జెడ్పిటిసి సన్నతిమప్ప


ఎన్ టి ఆర్ విగ్రహనికి నివాళులు అర్పించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి




ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు. అన్నదానం చేస్తున్న టిడిపి నాయకులు. ఆసుపత్రిలో రోగులకు అన్నదానం చేస్తున్నా టిడిపి నాయకులు

## ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుద్దాం

**అమరాపురం (తెలుగోడు), జనవరి 18 :**
మండల పరిధిలోని వలస, వి .అగ్రహారం గ్రామంలో ఆదివారం ఎన్టీఆర్ 30 వ వర్ధంతి వేడుకలను వి .అగ్రహారం, వలస గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వి. అగ్రహారం క్లస్టర్ కన్వీనర్లు నవీన్, కుమార్, వలస పంచాయతీ కన్వీనర్ బి.ఎస్. నాగరాజు, ఎన్ టి యు సి వీరప సముద్రం మంజునాథ్, ఈ సేవ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, వలస పంచాయతీ కన్వీనర్ బి.ఎస్ నాగరాజు మంజునాథ్ మాట్లాడుతూ మహానీయుడు ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన చూపిన అడుగు జడలో అతని అల్లుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నడుస్తూ ఆయన ఆశయాలను తీర్చుతున్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొంది 9 నెలలోనే కాంగ్రెస్ పార్టీని మట్టి కల్పించి ప్రజల మద్దతుతోఅధికారాన్ని సాధించిన ఘనత ఆయనకే దక్కుందన్నారు. ఈ కార్యక్రమంలో దేశంపార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు


వలసలో రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


.వి.అగ్రహారంలో రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కన్వీనర్ నవీన్ కుమార్, సర్పంచ్ ధనుంజయ

## ఎన్టీఆర్ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తాం

### కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**కదిరి (తెలుగోడు), జనవరి 18 :**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని కదిరిలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ రాజకీయాలలో ఒక సంచలంగా మొదలైనటువంటి ప్రస్థానం ఎవరిదైనా ఉందంటే రాజకీయాలలో ఆల్ టైం రికార్డ్ స్వర్గీయ నందమూరి తారక రామారావు దేనని తెలిపారు పార్టీ స్థాపించిన 90 రోజుల్లో అధికారంలోకి రావడం చారిత్రాత్మకమైన విషయం అన్నారు.పటేల్, పట్వారి వ్యవస్థలకు చరమా గీతం పాడిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. సంక్షేమ పథకాలు పేరుమీద పేదలకు కిలో రెండు రూపాయల బియ్యం అనేది జీవితంలో గుర్తుండిపోయే పథకం అన్నారు. అందుకే ఎన్టీఆర్ పూజ్యుడు, చిరస్మరణీయుడు అని తెలిపారు. రాజకీయ పార్టీలు సేవా కార్యక్రమాలు చేయడం అనేది టిడిపి పార్టీ ఆవిర్భావం తర్వాతనేనని ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా వాళ్ళ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ ద్వారా పేదలకు రక్తాన్ని ఇచ్చే కార్యక్రమాలు చేపట్టామన్నారు బసవ రామ తారక క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా పేదలకు విశిష్ట సేవలు అందించిందన్నారు. పార్టీ స్థాపించి 40 సంవత్సరాలు గడుస్తున్న మూలాలు మర్చిపోకుండా ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు. అంతకుముందు జోహార్ ఎన్టీఆర్ అంటూ టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



## 20న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ మహోత్సవం

### ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి ఎస్. కె. చంద్రశేఖర్

**అమరాపురం (తెలుగోడు), జనవరి 18 :**



అమరాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానమునందు ఈనెల 20న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు.. ఆర్యవైశ్యులు అమ్మవారి సేవలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సంఘం అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు ఎం. భరతరాజు ట్రెజరర్ కె.పి. బాలాజీ , కార్యదర్శి రత్నశ్రీ చంద్రశేఖర్ గుప్తా సహా కార్యదర్శి ఎం.కే. రాఘవేంద్ర కోరారు, గోమాత పూజ, అభిషేకం హోమం .108 కళాశాలతో అమ్మవారి కి క్షీరాభిషేకం, కుమారి పూజ, మహా పూర్ణాహుతి, విశేష పూజలు ప్రధాన అర్చకులు హరీష్ భట్టాచార్యులు, శ్రీ నరేష్ భట్టాచార్యులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, . ఆర్యవైశ్యులకు సంబంధించిన అన్ని వ్యాపార సంస్థలు బంద్ పాటించాలని తెలిపారు.



# ఘనంగా ఎన్. టి. రామారావు వర్ధంతి

## తెలుగుదేశం జెండా ఆవిష్కరణ.

**అమరాపురం (తెలుగోడు), జనవరి 18 :**
అమరాపురం ఎన్. టి. రామారావు సర్కిల్ వద్ద ఆదివారం ఎన్. టి. రామారావు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సింగిల్ విండో అధ్యక్షులు ఎన్. గణేష్, మడకశిర బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మాజీ జెడ్పిటిసి, జిల్లా ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహమూర్తి, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, జడ్పిటిసి స్వరక్క నరసింహమూర్తి మండల ప్రధాన, కార్యదర్శి నాగరాజు, డైరెక్టర్లు దాదా పీర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, మాజీ ఎం.పీ.పీ. మీనాక్షి రామిరెడ్డి, క్లస్టర్ చన్నప్ప, డీలర్ సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి,మాజీ ఎం.పీ.పీ.లు అలాగే టిఎన్టియుసి కార్యదర్శిలు బీ.సీ. సెల్ కార్యదర్శిలు అన్ని పంచాయతీల కన్వీనర్లు బూత్ ఇన్చార్జిలు డీలర్లు, సర్పంచులు, అనుబంధ కమిటీ సభ్యులు, చెరువు నీటి సంఘం అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.






తెలుగుదేశం జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

# శ్రీశైలంలో ముగిసిన సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

**శ్రీశైలం (తెలుగోడు), జనవరి 18 :**
శ్రీశైల మహా క్షేత్రంలో మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకుని ఈనెల 12వ తేదీ నుండి నిర్వహిస్తున్న సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి ఉత్సవాల ముగింపులో భాగంగా ఆదివారం ఉదయం శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించారు.


**వేడుకగా అశ్వవాహనసేవ..**
బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీ స్వామి అమ్మవార్లకు అశ్వవాహనసేవ నిర్వహించారు. ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అశ్వవాహనంపై వేంచేయించి ప్రత్యేక పూజాధికాలను అర్చక స్వాములు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. తరువాత ఆలయప్రాంగణంలో ప్రాకారోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కళాకారుల విన్యాసాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి





ఉత్సవ మూర్తులకు పూజలు చేస్తున్న అర్చక స్వాములు..

**పుష్పోత్సవం, శయనోత్సవం..**
బ్రహ్మోత్సవాలలో భాగంగా సాయంకాలం ఆలయప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపం వద్ద శ్రీ స్వామిఅమ్మవార్లకు పుష్పోత్సవం జరిపించారు. ఈ పుష్పోత్సవంలో శ్రీస్వామిఅమ్మవార్లకు కాగడాలు, ఎర్రగులాబీలు, తెల్లగులాబీలు, పసుపు గులాబీలు, ఎర్రమందారం, తెల్లమందారం, ముద్దమందారం, నందివర్ధనం, గరుడవర్ధనం, కనకాంబరాలు, సుగంధాలు (లిల్లీపూలు), పసుపు చేమంతి, ఊదా చేమంతి, తెల్ల చేమంతి, ఎర్రగన్నేరు, తెల్లగన్నేరు, దేవగన్నేరు, ముద్దగన్నేరు, మొదలైన 20 రకాలకు పైగా పుష్పాలు, బిల్వం, మరువం పత్రాలతో స్వామిఅమ్మవార్లను విశేషంగా అర్చించారు. అరటి, తెల్లద్రాక్ష, నల్లద్రాక్ష, దానిమ్మ, బత్తాయి, కమల, జామ, ఖర్జూరం, యాపిల్, ఫైనాపిల్, మొదలైన 11 రకాల ఫలాలు నివేదనగా సమర్పించారు. తరువాత శ్రీ స్వామిఅమ్మవార్లకు ఏకాంతసేవ నిర్వహించి శయనోత్సవం నిర్వహించారు. ఈ శయనోత్సవానికిగాను ఆలయ ప్రాంగణంలోని స్వామివార్ల శయన మందిరానికి విశేష పుష్పాలంకరణ చేశారు ఈ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.



స్వామి, అమ్మవార్లకు గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# ఘనంగా వేమన జయంతి వేడుకలు

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కే హరిప్రసాద్ ..

**రోళ్ల (తెలుగోడు), జనవరి 18 :**
సమాజ కవి యోగి వేమన 374వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున కూడా పండుగలాగా నిర్వహించడం గమనార్హం. ఇందులో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్లలో ఆదివారం సాహిత్య పరిమళాలు సాహితీ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ప్రజాకవి యోగివేమన 374వ జయంతి పురస్కరించుకొని శతకవుల ఆత్మీయ సత్కారం నరెద్దుల రాజా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి వివిధ ప్రాంతాల నుండి దాదాపు 136 మంది కవి ఉద్దండులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండలం చోళ సముద్రం ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కవి రచయిత కే హరిప్రసాద్ వేమన పద్యాలను రసరమ్యంగా పాడి అందరిని ఆకట్టుకొన్నారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ని సాహితీ సంస్థ పెద్దలు నరెద్దుల రాజారెడ్డి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అప్పి రెడ్డి హరినాథ్ రెడ్డి ప్రముఖ కవి షమీఉల్లా ఘనంగా సన్మానించారు.
ప్రశంసా పత్రం శాలువా వేమన పురస్కారాం మెమెంటు అందజేసారు.సత్కారాలు కవులను ఉత్తేజపరస్తాయని అక్కడ పాల్గొన్న కవులు సంతోషం వ్యక్తపరిచారు . వేమన ప్రజా కవిగా సమాజాన్ని సంస్కరించే విధంగా వేల కొలది పద్యాలు విశ్వదాభిరామ వినురవేమ అనే మకుటంతో అవి వెలుగులోకి రావలసి ఉన్నదని హరిప్రసాద్ తెలిపారు. ప్రముఖ కవులు అనేక రకాలైన సందర్భాలను వేమన జీవిత తత్వాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు ప్రముఖ కవులు ఉపాధ్యాయులు తెలుగు భాషాభివృద్ధి పట్ల ఆసక్తి కలిగిన మహిళలు చిన్నారులు అందరూ పాల్గొని తాము రచించిన పుస్తకాలను పుస్తకావిష్కరణలు చేసి తమ తెలుగు జాతిని తెలుగు భాషను విశ్వవ్యాప్తం చేస్తామని సందేశం ఇచ్చారు. సమాజాన్ని సంస్కరించాలంటే కవులు ప్రముఖ పాత్ర వహించాలని గాయకులు తమ గళం ద్వారా పాటల రూపంలో ప్రజలలోకి తీసుకువెళ్లాలని తద్వారా వేమన కృషి సార్థకమవుతుందని హరిప్రసాద్ పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో విచ్చేసిన శతాధికా కవులను సన్మానించి సాహితీ వేదిక పెద్దలు ప్రోత్సహించారని హరిప్రసాద్ అభినందనలు తెలిపారు.


సన్మాన సభలో వేమన పద్యాలను రాగయుక్తంగా ఆలపిస్తున్న కవి రచయిత హరి ప్రసాద్


కవి రచయిత రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత హరిప్రసాద్ని సన్మానిస్తున్న దృశ్యం



ఖమ్మంలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఉత్సవాల ముగింపు సభలో పాల్గొన్న అనంతపురం జిల్లా సిపిఐ నాయకుల, కార్యకర్తలు



తెలుగోడు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న
ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్

## తెలుగోడు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

### ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ..

**ఉదయగిరి, వింజమూరు (తెలుగోడు), జనవరి 18 :**
వింజమూరు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగోడు దినపత్రిక 2026 క్యాలెండర్‌ను స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం, ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలను పరిష్కరించడంలో పత్రికా విలేకరులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలోని సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించడంతో పాటు నియోజకవర్గం అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు పత్రికా విలేకరులు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు నరసింహులు నాయుడు, సీనియర్ నాయకులు గొడుగులూరి మాలకొండ రాయుడు, రావులకొల్లు సర్పంచ్ వెంగప్పనాయుడు, ఉమా సాయిరాం, మారినేని రామకృష్ణ మండల నాయకులు కార్యకర్తలు



దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న
పట్టణ టిడిపి అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్

## పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిన మహనీయుడు ఎన్‌టీఆర్

### పట్టణ టిడిపి అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్..

**ప్రొద్దుటూరు (తెలుగోడు), జనవరి 18 :**
పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిన మహనీయుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ అని పట్టణ టిడిపి అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ అన్నారు. ఆదివారం టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా పొట్టిపాడు రోడ్డు లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగు జాతి గౌరవాన్ని విశ్వవేదికపై నిలబెట్టిన మహానేత, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు సినీ రంగంలో తన అసమాన నటనతో తెలుగు సినిమాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చి, రాజకీయ రంగంలో ప్రజాసేవనే పరమావధిగా భావించి పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. ప్రజలకు పాలనను దగ్గర చేసిన నాయకుడిగా, పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిన మహనీయుడిగా ఎన్‌టీఆర్ ఎప్పటికీ చిరస్మరణీయుడని వివరించారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఆయన చేసిన పోరాటం, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఎన్‌టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని, ఆయన చూపిన బాటలో నడుస్తూ ప్రజాసేవలో నిరంతరం నిలవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు

### ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నివాళులు..

**ఉదయగిరి, వింజమూరు (తెలుగోడు), జనవరి 18 :**
విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, ప్రజాహిత నాయకుడు, తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఘనంగా నివాళులు అర్పించారు. క్యాంప్ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పూలమాల వేసి నివాళులు సమర్పించారు. తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడిన ఎన్టీఆర్ సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్మరించుకున్నారు. అనంతరం క్యాంప్ కార్యాలయం ప్రాంగణం అంతటా "జోహార్ అన్న ఎన్టీఆరో జోహార్ అన్న ఎన్టీఆరు అనే నినాదాలతో మారుమోగింది. ఎన్టీఆర్ ఆశయాలు, ఆదర్శాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని మరోసారి చాటిచెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి, విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నర్సారెడ్డి, మాజీ కన్వీనర్ రామచంద్రారెడ్డి, కూశీడ్ల వెంకటేశ్వర్లు, దిండు నారాయణ, మండలం నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న
శాసనసభ్యులు కాకర్ల సురేష్



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్ , నాయకులు

## వైసీపీ నుంచి పలువురు టిడిపిలో చేరిక

### అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న వైసీపీ కార్యకర్తలు ..
### కలిసికట్టుగా పనిచేయాలి..
### ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ..

**ఉదయగిరి/ కొండాపురం (తెలుగోడు), జనవరి 18 :**
వింజమూరులోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో కొండాపురం మండలంలోని తూర్పు యర్రబల్లి గ్రామ వైసీపీక నాయకులు తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. పంచాయతీ పరిధిలో కూటమి ప్రభుత్వం చేసిన గ్రామాభివృద్ధికి ఆకర్షితులై నరాల రమణా రెడ్డి, నరాల వెంకట రమణా రెడ్డి నాయకత్వంలో పంటా మురళీ, కోలా మారుతి, నేలపాటి అరుణ్, పర్రీ శివమణి, వేము ధనుష్‌తో పాటు మొత్తం 25 కుటుంబాలు అధికారికంగా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి హృదయపూర్వకంగా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజలకు అంకితభావంతో సేవ చేయాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ పని చేస్తోందని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత బలంగా ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వైకాపా నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న
ఎమ్మెల్యే కాకర్ల సురేష్



టిడిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే కాకర్ల సురేష్



దీక్షల్లో మాట్లాడుతున్న నాయకులు

## ఎమ్మిగనూరు జిల్లా కోసం కొనసాగిన రిలే నిరాహార దీక్షలు

**ఎమ్మిగనూరు (తెలుగోడు), జనవరి 18 :**
ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రధాన కూడలిలో ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో 15వ రోజు నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ దీక్షను ఉద్దేశించి జేఏసీ నాయకులు జీూజ నాయకులు రంగయ్య, సుమాల చార్లెస్, చిన్ని ప్రసాద్,రాజేష్,తాలూకా అధ్యక్షుడు పుట్టపాశం మారెప్ప మాట్లాడుతూ ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ, ఆదోనిని కేవలం రెండు మండలాలు గా మాత్రమే విభజించడం జరిగింది. కాబట్టి ఆదోని జిల్లాగా ప్రకటించలేదు కాబట్టి కనీసం ఎమ్మిగనూరునైనా జిల్లా చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు జిల్లా అయితే మంత్రాలయం మరో రెండవ తిరుపతిగా అభివృద్ధి చెందవచ్చు కాబట్టి ప్రజలందరూ దీనిని గమనించి ఎమ్మిగనూరు జిల్లాకు మద్దతు ఇవ్వాలని కోరారు అలాగే ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆలోచన చేసి ఎమ్మిగనూరు జిల్లా చేయాలని డిమాండ్ చేశారు.ఎందుకంటే మహా పుణ్యక్షేత్రమైనటువంటి మంత్రాలయం ,ఎమ్మిగనూరుకి ప్రక్కలోనే ఉంది కాబట్టి వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు నిండుగా ఉన్నాయి. ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ ప్రజల ఆకాంక్ష కోరిక మేరకు ఎమ్మిగనూరు జిల్లాకు ప్రజలందరూమీ సంపూర్ణమైన మద్దతు ఇవ్వాలని తెలియ చేశారు. ఆదోనిని జిల్లాగా ప్రభుత్వం ప్రకటించలేదు కాబట్టి కనీసం ఎమ్మిగనూర్ ని అయినా జిల్లా ప్రకటిస్తారని నెపంతో ఎమ్మిగనూర్లో రిలే నిరాహార దీక్షలు 15వ రోజు కూడా కొనసాగించడం జరిగింది. అలాగే ఎమ్మిగనూరు లో దాదాపు 3,000 నుండి 4000 ఎకరాల దాకా ప్రభుత్వ భూములే ఉన్నాయి. కాబట్టి అభివృద్ధికి చాలా తొందరగా వేగంగా పూనుకుంటుందని తెలియజేశారు. అలాగే ఐదు నియోజకవర్గాలను కూడా అభివృద్ధి చేయాలని నెపంతో ఏ ఒక్క ప్రాంతం కూడా వెనకబడకూడదని ఉద్దేశంతోనే ఈ రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది కాబట్టి ఈ ఐదు నియోజకవర్గ ప్రజలందరూ ఆలోచన చేసి ఎమ్మిగనూరు జిల్లా కోసం మీరు సంపూర్ణ మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్ రంగయ్య చార్లెస్, రాజోలప్ప, చిన్ని ప్రసాద్, పార్లపల్లె లక్ష్మణ్ మరియు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు పుట్టపాశం మారెప్ప , పెద్దమరివీడు గ్రామస్తులు, గోపాల్, రాము,రంగన్న,రఘు తదితరులు పాల్గొన్నారు.



దీక్షల్లో పాల్గొన్న వారిని సన్మానిస్తున్న దృశ్యం

## పట్వారి వ్యవస్థను రద్దు చేసిన ధీశాలి ఎన్టీఆర్

### సంక్షేమం అంటే ఏమిటో రాష్ట్ర ప్రజలకు తెలిపిన మహా నాయకుడు..
### నాటికీ నేటికీ ఒకే ఒక్కడు నందమూరి
### తెలుగువారి గుండెల్లో ఆరని జ్యోతి రామారావు.
### ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు..

**ఉదయగిరి, కొండాపురం (తెలుగోడు), జనవరి 18 :**
కొండాపురంలో మండల కన్వీనర్ పోలినేని చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నాయకులు ఆయన చేసిన సేవలను కొనియాడారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటిస్తూ అన్నగారి సేవలను స్మరించుకున్నారు. ఉదయం నుంచే విగ్రహం వద్ద సందడి నెలకొంది. తెలుగువారి ఆత్మగౌరవాన్ని రాజకీయాల ద్వారా ప్రపంచానికి చాటిన నాయకుడు నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మండల కన్వీనర్ చంద్రబాబు నాయుడు, మాజీ జెడ్పిటిసి దామా మహేశ్వరరావు, టెలికాం డైరెక్టర్ తాటికొండ అనూష తదితరులు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. నటుడిగా వెండితెరపై, రాజకీయ నాయకుడిగా ప్రజాజీవితంలో, ప్రతి దశలోనూ తనదైన ముద్ర వేసిన అసాధారణ వ్యక్తిత్వం ఆయనది అన్నారు. కాలం మారినా, తరాలు మారినా, తెలుగువారి మనసుల్లో ఆయనకు ఉన్న స్థానం చెరగని చరిత్ర అన్నారు. నందమూరి తారక రామారావు 1923 మే 28న కృష్ణా జిల్లా, పామర్రు మండలం, నిమ్మకూరు గ్రామంలో లక్ష్మయ్య చౌదరి, వెంకటరావమ్మ దంపతులకు జన్మించారని అన్నారు. తల్లి మొదట కృష్ణ అని పేరు పెట్టాలని భావించినప్పటికీ, మేనమామ సూచనతో తారక రాముడు అనే పేరు పెట్టారన్నారు. అదే పేరు కాలక్రమేణా తారక రామారావుగా మారిందన్నారు. విజయవాడ మునిసిపల్ హైస్కూలులో పాఠశాల విద్య పూర్తి చేసి, ఎస్ఆర్ఆర్ కళాశాలలో చేరారన్నారు. అక్కడ చదువుకుంటూనే నాటకాలపై ఆసక్తి పెరిగి ఒక నాటకంలో ఆడవేషం వేయమంటే మీసాలు తీయనని నిరాకరించడంతో మీసాల నాగమ్మ అనే పేరు కూడా వచ్చింది అన్నారు. కళాశాల రోజుల నుంచే రంగస్థల నటన, చిత్రలేఖనం వంటి కళల్లో తన ప్రతిభను చాటాడన్నారు. సుభాష్ చంద్రబోసు విజయవాడకు వచ్చినప్పుడు ఆయన చిత్రాన్ని గీయించి కానుకగా ఇచ్చిన సంఘటన అప్పట్లో విశేషంగా నిలిచిందన్నారు. 1942లో మేనమామ కుమార్తె బసవతారకంతో వివాహం జరిగిందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైన కాలంలో పాల వ్యాపారం, కిరాణా కొట్టు, ముద్రణాలయం వంటి అనేక పనులు చేసి కుటుంబాన్ని పోషించారన్నారు.. అప్పు చేయకుండా కష్టపడి జీవించడమే ఆయన జీవిత సూత్రం అన్నారు. 1947లో పట్టభద్రుడయ్యాడని, తరువాత మద్రాసు సర్వీసు కమిషన్ పరీక్ష రాసి ఎంపికై మంగళగిరిలో సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగం పొందారని తెలిపారు. అయితే సినిమాలపై ఉన్న ఆకర్షణతో ఆ ఉద్యోగాన్ని వదిలేశారన్నారు. పల్లెటూరి పిల్ల, మనదేశం సినిమాలతో ఆయన సినీ ప్రయాణం ప్రారంభమైందన్నారు. పాతాళభైరవి, మల్లీశ్వరి, మాయాబజార్, భూకైలాస్, శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం, లవకుశ వంటి చిత్రాలు ఆయనను విశ్వవిఖ్యాత నట సార్వభౌముడిగా నిలిపాయన్నారు. దేవుడు, రాజు, రాక్షసుడు, సామాన్యుడు ఏ పాత్ర అయినా సహజంగా పోషించి కోట్లాది మంది హృదయాల్లో స్థానం సంపాదించారని కొనియాడారు. 1950 నుంచి 1970 వరకు తెలుగు చిత్రసీమను ఏలిన నటుడిగా రామారావు నిలిచారన్నారు. సంవత్సరానికి పది సినిమాల చొప్పున నటిస్తూ అపూర్వ ప్రజాదరణ పొందారన్నారు. సీతారామ కళ్యాణం, దాన వీర శూర కర్ణ, శ్రీరామ పట్టాభిషేకం వంటి చిత్రాలకు దర్శకత్వం కూడా వహించారన్నారు. నర్తనశాల చిత్రం కోసం కూచిపూడి నృత్యాన్ని నేర్చుకోవడం ఆయన క్రమశిక్షణకు నిదర్శనమన్నారు.

తరువాత రాజకీయ రంగంలోకి అడుగుపెట్టి తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. తెలుగువారి ఆత్మగౌరవమే తన రాజకీయ అస్త్రంగా తీసుకొని చైతన్యరథంపై గ్రామగ్రామాన తిరుగుతూ ప్రజలను చైతన్యపరిచారన్నారు. 1983 శాసనసభ ఎన్నికల్లో అపూర్వ విజయం సాధించి ఆంధ్రప్రదేశ్ తొలి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారన్నారు. పాలనలో అనేక సంచలన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారన్నారు. రాజకీయ జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు ఎదురైనా, ప్రజలతో నేరుగా మాట్లాడే నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించారన్నారు. 1996 జనవరి 18న ఆయన మరణం తెలుగువారికి తీరని లోటుగా మిగిలిందన్నారు. నాటికీ నేటికీ ఒకే ఒక్కడు నందమూరి తారక రామారావు అన్నారు. తెలుగువారి గుండెల్లో ఆరని జ్యోతి ఆయన మరచిపోని మధురస్మృతులే ఆయనకు మనం అందించే నిజమైన నీరాజనం అన్నారు.

ఈ కార్యక్రమంలో పోలినేని రమేష్ నాయుడు, నర్రా చెంచునాయుడు, వినయ్, మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



రామారావుకు నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు



రామారావుకు నివాళులర్పిస్తున్న మండల నేతలు

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

### మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి దంపతులు..

**ఉదయగిరి, దుత్తలూరు (తెలుగోడు), జనవరి 18 :**
ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు దుత్తలూరు మండలంలో మండల కన్వీనర్ గురువారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మహానేత నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి , మాజీ ఎంపీపీ కంభం అనసూయమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత అని అన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తరువాత పేదలు, రైతులు, మహిళల సంక్షేమాన్ని తన పాలనకు కేంద్రబిందువుగా పెట్టుకుని అనేక సంస్కరణలను అమలు చేశారని తెలిపారు. రెండు రూపాయల బియ్యం, మహిళలకు ఆస్తి హక్కులు, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం వంటి కార్యక్రమాల ద్వారా సామాన్య ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకుని, వాటిని ప్రతి కార్యకర్త తన జీవితంలో అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజల కోసం నిరంతరం పనిచేయడమే ఎన్టీఆర్ కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు వెంకటరత్నం, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చీదర్ల మల్లికార్జున్, మాజీ ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్రబాబు, క్లస్టర్ ఇంచార్జ్ దయానందం తదితరులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న
మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి, మాజీ ఎంపీపీ అనసూయమ్మ



ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి
నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు

## మల్లన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తి

**శ్రీశైలం (తెలుగోడు), జనవరి 18 :**
శ్రీశైల మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను హైకోర్టు న్యాయమూర్తి హరిహరనాథ శర్మ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు సాదరస్వాగతం పలికారు.



హైకోర్టు న్యాయమూర్తి హరిహరనాథ శర్మకు స్వామివారి
చిత్రపటం అందిస్తున్న దృశ్యం



స్వామి అమ్మవార్లదర్శనానికి వస్తున్న
హైకోర్టు న్యాయమూర్తి హరిహరనాథ శర్మ



# అనసూయ వివాద వ్యాఖ్యలు

హాట్ యాంకర్ అనసూయ కావాలనే వివాదాలు ఉన్న చోట వెళ్లి ఇరుక్కుంటుందో.. లేక అవే అనసూయను వెతుక్కుంటూ వస్తాయో తెలియడం లేదు. మొన్నటికి మొన్న శివాజీ డ్రెస్సింగ్ వ్యాఖ్యలపై ఏరికోరి ఆమె వివాదాన్ని మొదలుపెట్టింది. అది కాస్తా చిలికి చిలికి గాలివానగా మారి.. చివరకు ఆమెనే ముంచేసింది. స్వేచ్ఛ, సమానత్వం, ఆడవారికి ఉండాలని పోరాటం చేస్తూ.. మా బట్టలు మా ఇష్టం అంటూ గొంతు ఎత్తింది. ఇక ఇప్పటికే సింగర్ చిన్మయి ఇలాంటి పోరాటాన్ని నడిపిస్తుండడంతో.. వీరిద్దరిని నెటిజన్స్ ఏకిపారేయడం మొదలుపెట్టారు. కొందరు వీరికి సపోర్ట్ గా నిలబడినా.. చాలావరకు వీరికి విరుద్ధంగానే నిలబడ్డారు. ఇక ఇవన్నీ పక్కన పెడితే తాజాగా చిన్మయి.. సోషల్ మీడియాలో ఒక పోస్ట్ షేర్ చేసింది. అందులో 'దాదాపు 40 మంది ఎంపీలు ప్రస్తుతం అత్యాచార కేసులను ఎదుర్కొంటున్నందున అత్యాచారానికి మరణశిక్ష విధించే బిల్లు ఆమోదించబడలేదు' అన్న క్లిప్ ఉంది. ఇక ఈ క్లిప్ ను షేర్ చేసిన చిన్మయి.. దండం అనే ఎమోజీలు పెట్టుకొచ్చింది. ఈ పోస్ట్ కు అనసూయ తనదైన రీతిలో రిప్లై ఇచ్చింది.' ఇదే మన భారతదేశం .. మనం యెంచుకున్న నేతలు నడిపే బారతదేశం. చాలా దూరం కదా దారి.. మనం బట్టల దగ్గర ఆగిపోయాం' అంటూ రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. ఇప్పుడు దీనిమీద కూడా పెద్ద చర్చ జరిగేలా కనిపిస్తుందని నెటిజన్స్ చెప్పుకొస్తున్నారు. చిన్మయికి సపోర్ట్ చేస్తూ నువ్వు కూడా ఆమెలా మారిపోతున్నావని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఈ పోస్ట్ ఎన్ని వివాదాలకు దారితీస్తుందో చూడాలి.

# కుమారస్వామి ఎన్టీఆర్‌తోనే



ఏ కథ ఏ హీరో చేతికి చేరాలి అనేది రాసిపెట్టి ఉండాలి. ముందు ఎన్ని అవాంతరాలు వచ్చినా.. చివరకు ఆ కథ చేరాల్సిన చోటుకే చేరుతుంది. ఇండస్ట్రీలో కథల మార్పులు.. హీరోల మార్పులు కొత్తేమి కాదు. తాజాగా టాలీవుడ్ లో ఇద్దరు హీరోల మధ్య ఒక కథ నలిగిపోతుంది. అదే గాడ్ ఆఫ్ వార్ . మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కుమారస్వామి కథను సినిమాగా చూపించాలని ఆరాటపడుతున్న విషయం తెల్సిందే. పుష్ప 2 తరువాత అల్లు అర్జున్, త్రివిక్రమ్ కాంబోలో ఒక సినిమాను ప్రకటించారు. ఆ సినిమాలోనే బన్నీ.. కుమారస్వామిగా నటిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇక పుష్ప 2 హిట్ తరువాత బన్నీ.. గురూజీని సైడ్ చేసి అట్లీతో సినిమా మొదలుపెట్టాడు. ఆ సమయంలో గురూజీ.. అదే కుమారస్వామి కథను ఎన్టీఆర్ తో చేయడానికి ప్లాన్ చేశాడు. మైథాలజీ కథ కాబట్టి ఎన్టీఆర్ కూడా టక్కున ఓకే అనడమే కాకుండా కుమారస్వామి గురించి తెలుసుకోవడానికి బుక్స్ కూడా చదవడం మొదలుపెట్టాడు. సరే ఎవరో ఒకరు.. సినిమా రావడం మాత్రం పక్కా అనుకున్నారు ప్రేక్షకులు. ఈలోపు.. బన్నీ ఎట్టి పరిస్థితిల్లో ఈ సినిమాను వదిలేలా కనిపించడం లేదు. అట్లీ తరువాత డైరెక్ట్ గా త్రివిక్రమ్ తోనే సినిమా.. ఎన్టీఆర్ ను పక్కకు నెట్టేశాడు అని వార్తలు వినిపించాయి.

అయితే అల్లు అర్జున్ మాత్రం త్రివిక్రమ్ తో ఇప్పుడప్పుడే కలవడం కష్టం అని క్లారిటీ ఇచ్చేశాడు. అట్లీ సినిమా తరువాత లోకేష్ కనగరాజ్ తో ఒక సినిమాని ప్రకటించాడు. అట్లీ సినిమా అవ్వడానికే రెండేళ్లు పడుతుంది. ఆ తరువాత లోకేష్ తో అంటే ఇంకో ఏడాది.. మధ్యలో గురూజీతో సినిమా అంటే అవ్వని పని. ఈ లెక్కన గాడ్ ఆఫ్ వార్ గొడవ ఒక కొలిక్కి వచ్చేసినట్టే. త్రివిక్రమ్ .. ఎన్టీఆర్ తోనే గాడ్ ఆఫ్ వార్ ని పట్టాలెక్కిస్తున్నట్లు కన్ఫర్మ్ అయ్యిపోయింది. డ్రాగన్ ను ఫినిష్ చేసి.. తారక్.. గాడ్ ఆఫ్ వార్ లోకి అడుగుపెడతాడు. ఆ లోపు త్రివిక్రమ్.. వెంకటేష్ తో ఆదర్శ కుటుంబం ని ఫినిష్ చేస్తాడు. ఎట్టకేలకు గాడ్ ఆఫ్ వార్ సమస్య ఓకే కొలిక్కి వచ్చేసినట్లే అని ఫ్యాన్స్ చెప్పుకొస్తున్నారు. మరి ఇందులో నిజమెంత అనేది తెలియాలి.

# బేబెమ్మ అవుట్..



ఉప్పెన సినిమాతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ గా మారిపోయింది కృతి శెట్టి ఈ సినిమా తరువాత టాలీవుడ్ లో అమ్మడు స్టార్ హీరోయిన్ గా ఒక వెలుగు వెలుగుతుంది అనుకున్నారు. కానీ, అనుకున్నది ఒక్కటి .. అయ్యింది ఒక్కటి అన్నట్లు.. ఉప్పెన తప్ప కృతి కెరీర్ లో చెప్పుకోతగ్గ సినిమా ఒక్కటి కూడా రాలేదు. వరుసగా సినిమాలు చేసింది కానీ విజయాలు మాత్రం అందుకోలేకపోయింది. సరే తెలుగులో అంతగా వర్క్ అవుట్ కాలేదు.. తమిళ్ లో అయినా సెట్ అవుదామని.. కార్తీ సరసన అన్నగారు వస్తారు సినిమాలో నటించింది. ఆ సినిమా అసలు రిలీజ్ కే నోచుకోలేదు. ఇక కోలీవుడ్ కుర్ర హీరో ప్రదీప్ రంగనాథన్ తో కలిసి లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే సినిమా చేసింది. ఇది కూడా వాయిదాల మీద వాయిదాలు పడుతూ రిలీజ్ కి నోచుకోవడం లేదు. అలా తమిళ్ లో కూడా అమ్మడిని దురదృష్టం వెంటాడుతూ వచ్చింది. ఇలా అయితే లాభం లేదు అనుకోని కృతి బాలీవుడ్ లో పాగా వేయాలని ప్రయత్నించింది. ఈ మధ్యనే ముంబైకి వెళ్లి ఆడిషన్ కూడా ఇచ్చి వచ్చింది.బాలీవుడ్ స్టార్ హీరో టైగర్ ష్రాఫ్, విద్యుత్ జమాల్ మల్టీస్టారర్ గా ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెల్సిందే. ఈ సినిమాలో ఒక హీరోయిన్ గా కృతి శెట్టిని అనుకోని ఆడిషన్ కి రమ్మన్నారట. కృతి కూడా ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఆ ఆడిషన్ కి ఫినిష్ చేసి వచ్చింది. కచ్చితంగా ఈ ఛాన్స్ తనకు వస్తుంది అనుకుంటే.. మధ్యలో కీర్తి సురేష్ ఆ ఛాన్స్ ని తన్నుకుపోయిందని టాక్ నడుస్తోంది. కృతిని కాకుండా మేకర్స్ కీర్తిని హీరోయిన్ గా ఓకే చేసినట్లు సమాచారం. దీంతో కృతి బాలీవుడ్ ఆశలు పటాపంచలు అయ్యాయి. పాపం కృతి.. కనీసం బాలీవుడ్ లో అయినా విజయాన్ని చూడాలనుకుంటే కీర్తి వచ్చి అన్ని అడియాశలు చేసింది అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరి బేబమ్మను ఏ హీరో కాపాడతాడో చూడాలి.

# క్రిష్ణ వంశీపై అవుట్ డేటెడ్ డైరెక్టర్‌గా ముద్ర

ఒకప్పటి లెజండరీ డైరెక్టర్ కృష్ణవంశీ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. టాలీవుడ్ లో ఆయన సినిమాలకు ఒక సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. కుటుంబ కథా చిత్రాలకు బ్రాండ్ అంబాసిడర్ కృష్ణ వంశీ అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. నిన్నే పెళ్లాడతా, మురారి, చందమామ, సింధూరం, ఖడ్గం.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో హిట్ సినిమాలను ఇండస్ట్రీకి ఇచ్చిన డైరెక్టర్ కృష్ణ వంశీ. అయితే కొత్త నీరు వచ్చే కొద్దీ పాత నీరు పోతుంది అన్నట్లు.. కొత్త డైరెక్టర్లు రావడంతో కృష్ణ వంశీ వెనుక పడ్డాడు. అందులో వరుస ఫ్లాప్ లు అందుకోవడంతో అవుట్ డేటెడ్ అని ముద్ర వేసేశారు. చాలా గ్యాప్ తరువాత రంగ మార్తాండ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు కృష్ణవంశీ. కానీ, అది కూడా ఆశించిన ఫలితాన్ని అందివ్వలేకపోయింది. ఇంత టాలెంట్ ఉన్న డైరెక్టర్ ఒక మంచి కథతో ఎందుకు మరో సినిమా తీయలేకపోతున్నాడు అని అందరూ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా దానికి కృష్ణ వంశీ సమాధానం చెప్పుకొచ్చాడు. సినిమాలు చేయకపోయినా ఆయన సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులకు దగ్గరగా ఉంటున్నాడు.పాత, కొత్త సినిమాల గురించి నెటిజన్స్ తో తన అభిప్రాయాలను పంచుకుంటూ ఉంటాడు. తాజాగా ఒక నెటిజన్.. తన దగ్గర ఒక అద్భుతమైన కథ ఉందని, కచ్చితంగా విజయవంతం అవుతుంది అని.. పర్మిషన్ ఇస్తే కథ చెప్తాను అని చెప్పగా.. కృష్ణవంశీ.. ప్రొడ్యూసర్ మాటేంటి అని సమాధానం ఇచ్చాడు. అంటే నిర్మాతలు దొరకడం లేదు అని చెప్పకనే చెప్పాడు. కృష్ణవంశీ కథలు రాస్తున్నా వాటిని తెరకెక్కించే నిర్మాత లేడు. ఇప్పుడే కాదు కొన్నేళ్లుగా ఆయన అదే ఇబ్బందిని ఎదుర్కొంటున్నాడు. మొగుడు సినిమా డిజాస్టర్ నుంచి మొన్నీమధ్య వచ్చిన రంగ మార్తాండ వరకు ఆయన ఈ సమస్య నుంచి బయటపడడం లేదు. కొత్త సినిమాలకు నిర్మాతలు కావాలి. ఎవరు ఆయనను నమ్మి సినిమా తీస్తామనడం లేదు. అందుకే అలా లెజండరీ డైరెక్టర్.. ఇలా పోస్టులు పెట్టుకుంటూ ఉండిపోయాడు. మరి ముందు ముందు కూడా కృష్ణవంశీ ఇలాగే ఉండిపోతాడా..? బౌన్స్ బ్యాక్ ఏమైనా అవుతాడా.. ? అనేది చూడాలి.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.